కేజీబీవీలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం




# బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ బుధవారం, 15 జూలై-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


మంత్రులను కలిసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



## ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం

- అర్హులందరూ జాబితాలో పేరుండేలా చూడాలి
- 'సర్' కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్
- కుటుంబసభ్యులతో కలిసి వివరాల నమోదు



హైదరాబాద్, జూలై 14: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుఅత్యంత శక్తివంతమైన ఆయుధమని, అర్హులైన ప్రతి ఒకరూ ఓటరు జాబితాలో తమ పేరు ఉండేలా చూసుకొని, తప్పులుంటే సవరించుకోవాలని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)లో భాగంగా మంగళవారం హైదరాబాద్‌లోని నివాసంలో తన ఓటరు వివరాలను ఎన్యుమరేషన్ ఫారంలో నింపి ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షు కూడా పాల్గొని తమ వివరాలను అధికారులకు అందజేసి, పౌర బాధ్యతను నెరవేర్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా చూడాలని, నకిలీ ఓట్లను గుర్తించి తొలగించాలని అధికారులకు సూచించారు. దేశ పౌరుడిగా ఓటరు జాబితాలో సరైన వివరాలు నమోదు చేయడం ప్రతి ఒకరి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. బూత్‌స్థాయి నుంచి పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా

మిగతా 2లో..

## తెలంగాణ ప్రయోజనాలే లక్ష్యం..

- రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి ముందుకు సాగుదాం
- కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతుల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఈ విషయంలో కూడా ఎంపీలు ప్రత్యేక శ్రద్ధ చూపించాలి
- ఎంపీలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక దిశానిర్దేశం..






బలగం టీవీ, హైదరాబాద్: తెలంగాణ విశాల ప్రయోజనాలే లక్ష్యంగా పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. నీటి పారుదల ప్రాజెక్టులు, మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతుల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి గారు కోరారు. ఈ నెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలపై మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దేశ జనాభాలో 10 శాతం జనాభా ఆరు మహా నగరాల్లో హైదరాబాద్ ఉందని, ఈ నగరాలు 25 శాతం జీడీపీ కలిగి ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు కోసం కేంద్ర ఆర్థిక శాఖ అనుమతి అవసరమని, ఎంపీలు ఈ విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ని కలిసి ఐఐఎం మంజూరుకు విజ్ఞప్తి చేయాలని సూచించారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-I స్వాధీనం, మెట్రో ఫేజ్-II విస్తరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో చర్చల సరళిని ఎంపీలకు వివరించారు. ఇందుకు సంబంధించి SBICAPS ని కన్సల్టెంట్‌గా నియమించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని, ఆ ప్రక్రియ త్వరగా ముందుకు సాగేలా చూడాలని కోరారు. ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్‌కి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంలో 95 శాతం భూసేకరణ పూర్తయిందని, ఆ పనుల ప్రారంభానికి, దక్షిణ భాగం ఆర్ఆర్ఆర్ భూ సేకరణకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలపాల్సి ఉందని చెప్పారు. ఈ విషయంలో కూడా ఎంపీలు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు. మూసీ పునరుజ్జీవనం పనుల్లో మొదటి దశ టెండర్ల దశకు వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ పనులను అర్బన్

మిగతా 3లో..

## పోలిక్సో నిందితుడి బెయిల్ వ్యవహారంపై విజయశాంతి ఆగ్రహం..



- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని

ప్రభుత్వానికి విజ్ఞప్తి..

మిగతా 2లో..

## కేంద్ర మంత్రులతో సీఎం భేటీ



- విమానాశ్రయాలు, ఆర్ఆర్ఆర్, గ్రీన్‌ఫీల్డ్ హైవేపై విజ్ఞప్తులు
- రాష్ట్రం కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని వెల్లడి

ఢిల్లీ, జూలై 14 : అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదని, రాష్ట్ర ప్రయోజనాల కోసం కేం ద్ర సమన్వయంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, కేంద్ర రహదారులు, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడరీతో విడివిడిగా సమావేశమై ముఖ్యమంత్రి తెలంగాణ ప్రాజెక్టుల మీద విజ్ఞప్తులు ఇచ్చారు. రామ్మోహన్ నాయుడితో జరిగిన భేటీలో వరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని సీఎం కోరారు. వరంగల్ విమానాశ్రయంలో ఎంఆర్‌వో, ఎయిర్ కార్గో, హ్యాంగర్, విమాన శిక్షణ కేంద్రం(ఎఫ్‌టీవో)

మిగతా 3లో..

## ఏసీబీకి పట్టుబడ్డ పెద్దపల్లి మున్సిపల్ ఏఈ



పెద్దపల్లి కమాన్, జూలై 14 : పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల ఫైల్‌ను ఫార్వర్డ్ చేసేందుకు మున్సిపల్ ఏఈ సతీశ్‌కుమార్ ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.2 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. రంగంపల్లిలోని ఏఈ నివాసంలో ఏసీబీ డీఎస్పీ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించి, రూ.2 లక్షలతో పాటు ఆధారాలు లేని మరో రూ.32 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ఏసీబీ డీఎస్పీ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని తెనుగువాడ, కూనారం రోడ్‌లో చేపట్టిన అభివృద్ధి

మిగతా 3లో..

## ఎత్తిపోత డిమాండ్‌కు కట్టుబడి ఉన్నా

- ఎల్‌నినోతో ఎండిపోతున్న పంటలు
- హైదరాబాద్‌కు తాగునీటి ముప్పు
- విద్యుత్తు కేంద్రాలకు నీటి కొరత
- ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరిక




హైదరాబాద్, జూలై 14: ఎల్ నినో నేపథ్యంలో రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం భేషజాలకు పోకుండా కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి తక్షణమే నీటిని ఎత్తిపోయాలని మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయాలంటూ తాము చేస్తున్న డిమాండ్‌కు ఇప్పటికీ పూర్తిగా కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా స్పష్టంచేశారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు కురువడం లేదని, రైతులు వేసిన విత్తనాలు మొలకెత్తక ముందే ఎండిపో తున్నాయని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు లేకపోతే రాబోయే రోజుల్లో హైదరాబాద్ మహానగరానికి తీవ్ర తాగునీటి కష్టాలు ఎదురవుతాయని హెచ్చరించారు. కేవలం తాగునీరు, సాగునీటికే కాకుండా రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోయే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం

మిగతా 3లో..

## హెర్మూజ్‌లో రెండు నౌకలపై ఇరాన్ దాడి

- భారతీయ నావికుడు మృతి.. ఆరుగురికి గాయాలు..
- తీవ్రంగా ఖండించిన భారత్ ఇరాన్ దౌత్యవేత్తలకు సమన్లు
- ఇప్పటిదాకా 13 మంది భారతీయుల మృతి



న్యూఢిల్లీ: హెర్మూజ్ జలసంధి మీదుగా యూఏ ఈ పతాకంతో వస్తున్న రెండు చమురు ట్యాం కర్లపై మంగళవారం క్రూయిజ్ క్షిపణులతో ఇరాన్ జరిపిన దాడిలో ఒక భారతీయుడు మరణించాడు. ఆరుగురు భారతీయులు సహా 8 మంది ఈ ఘటనల్లో గాయపడ్డారు. ఈ చర్యను భారత్ తీవ్రంగా గర్హించింది. న్యూఢిల్లీలోని ఇరాన్ దౌత్యవేత్తలకు సమన్లు జారీ చేసింది. యూఏఈ రక్షణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. తమ దేశానికి చెందిన రెండు చము రు ట్యాంకర్లు మొం బాస, అల్ బహియాలు ఒమన్ ప్రాదేశిక జలాల పరిధిలోని హెర్మూ జ్ జలసంధి దక్షిణ నౌకాయాన మార్గం గుండా ప్రయాణిస్తున్నప్పుడు ఇరాన్.. క్రూయిజ్ క్షిప ణులతో దాడులు చేసింది. ఈ దాడిలో మొం బాసలో సిబ్బందిగా

మిగతా 3లో..

## పాలమూరు 'కేసీఆర్ పంపు'నకు మళ్లీ వెట్‌రన్



హైదరాబాద్, జూలై 14 : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నీటి ఎత్తిపోతలకు ఎట్టకేలకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. అందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ పంప్‌హౌస్ నుంచి నార్లాపూర్(అంజనగిరి) రిజర్వాయర్‌లోకి నీటి ఎత్తిపోతలకు సంబంధించి మంగళవారం సాయంత్రం వెట్న్ నిర్వహించింది. పంపుహౌస్‌లో ఒక మోటర్‌ను ఆన్ చేసి శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి నీటిని ఎత్తిపోశారు. ఎత్తిపోతల పథకాల ప్రభుత్వ సలహాదారు పెంటారెడ్డి నేతృత్వంలో ఇరిగేషన్ శాఖ అధికారులు నార్లాపూర్ పంప్‌హౌస్‌లో మోటర్ల వెట్న్‌ను నిర్వహించేందుకు

మిగతా 3లో..

## భారత రైతాంగానికి తీపికబురు..



- పారాక్వాట్‌ను నిషేధించిన ప్రభుత్వం..!

మిగతా 2లో..

## 'సర్' గడువు పొడిగించాలి

- క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలు విఫలం
- టెక్నికల్‌గా కూడా కొన్ని అనుమానాలు
- ఓటర్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులపై
- సీఈవోకు బీఆర్ఎస్ సర్ కమిటీ ఫిర్యాదు

మిగతా 3లో..



# సమస్య వస్తే రాజీనామాకు రెడీ'



హైదరాబాద్, జూలై 14: గోదావరి నీళ్లను వెంటనే లిఫ్ట్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని తెలంగాణ రైతుల పక్షాన మేం డిమాండ్ చేస్తున్నామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి ఒక రైతే ముఖ్యమంత్రి అయితే ఏవిధంగా ఉంటదనేది చెప్పేందుకు .. ఈ రోజు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ మన దేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అతిపెద్దదైన, అద్భుతమైన ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరంను కట్టారని అన్నారు. ఎందుకంటే కేసీఆర్ రైతు బిడ్డ, వ్యవసాయం గురించి తెలుసు కాబట్టి రైతు ఆవేదన తెలుసు కాబట్టి.. ఇవాళ కేసీఆర్ దుక్కి దున్ని సాలు వేస్తరు కాబట్టే కాళేశ్వరం నీళ్లనేవి ఎంత ముఖ్యమో కేసీఆర్‌కు తెలుసు. సీఎం రేవంత్ రెడ్డి భూదందాలు చేస్తూ భూములు కొని అమ్ముతడు కాబట్టి మీకు ఆ రైతుల విలువ అర్థమవుతలేదన్నారు.నేను మా బీఆర్ఎస్ పార్టీ పక్షాన సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి అయిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి సవాలు విసురుతున్నా. మా పార్టీలో ఆ దొంగలు పోయింది కాక 28 మంది శాసన సభ్యులం ఉన్నం. మీరు కన్నెపల్లి పంప్ హౌస్ దగ్గర నీళ్లు లిఫ్ట్ చేయండి.. ఏ ఒక్క ఇంచ్ అయినా అన్నారం కానీ, సుందిళ్ల బ్యారేజీలకు కానీ సమస్య వస్తే మేము 28 మంది రాజీనామా చేసి మళ్లీ పోటీ కూడా మేం చేయం. మీ ఇద్దరికీ ఈ సవాల్ ఒప్పుకోవడానికి దమ్ముందా..? అని పాడి కౌశిక్ రెడ్డి అడిగారు.మేం 28 మంది శాసనసభ్యులం వచ్చి కన్నెపల్లి పంప్ హౌస్ దగ్గర కూర్చుంటం. కొంతమంది అన్నారం, కొంతమంది సుందిళ్ల బ్యారేజీ దగ్గరు కూర్చుంటం. రండి చూద్దాం. మీరు కేవలం రైతులను ఇబ్బంది పెట్టాలనే ఆలోచనతో ఉన్నారని మండిపడ్డారు.

# భారత రైతాంగానికి తీపికబురు..

### పారాక్వాట్‌ను నిషేధించిన ప్రభుత్వం..!



హైదరాబాద్, జూలై 14: భారత రైతాంగం పాలిట విషతుల్యంగా మారిన పారాక్వాట్గడ్డిమందుపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. ఎందరో రైతుల ప్రాణాలను బలిగొన్న ఈ హానికరమైన రసాయనం అమ్మకాలు నిలిపివేస్తూ మంగళవారం వ్యవసాయ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది. ఇప్పటికే 70కి పైగా దేశాల్లో పారాక్వాట్‌ను నిషేధించగా మనదేశంలో మాత్రం ఈ గడ్డిమందు అమ్మకాలు యథేచ్ఛగా సాగాయి. అయితే.. ఇటీవల కాలంలో ఈ రసాయనం దుష్పరిణామాలపై తీవ్ర స్థాయిలో ఆందోళనలు.. వైద్యులు, వ్యవసాయ నిపుణుల అభ్యర్థించడంతో దిగొచ్చిన కేంద్రం ఎట్టకేలకు పారాక్వాట్‌ను నిషేధం విధించింది. ప్రాణాంతకమైన పారాక్వాట్(పారక్వాట్ డైక్లోరైడ్)పై కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిషేధం విధించింది. హానికరమైన ఈ గడ్డిమందు అమ్మకాలను నిలిపివేస్తున్నట్టు మంగళవారం వ్యవసాయ మంత్రిత్వ శాఖ పేర్కొంది. పారాక్వాట్ వినియోగంపై ఈ రోజు నుంచే (జూలై 14) దేశ వ్యాప్తంగా నిషేధం అమలులోకి వస్తుందని కేంద్రం వెల్లడించింది.

# కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ లేదు

### ఎమ్మెల్సీ విజయశాంతి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, జూలై 14: కాంగ్రెస్ పాలనలోమహిళలకు రక్షణ లేదు అని సొంత ప్రభుత్వంపై ఎమ్మెల్సీ విజయశాంతి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పోక్సో కేసులో అరెస్ట్ అయిన నిందితుడు రాజ్ కుమార్ బెయిల్‌పై విడుదల కావడానికి పోలీసుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. రాజ్ కుమార్ దగ్గర లంచం తీసుకుని పోలీసులు విడుదలకు సహకరించారన్న విషయం తెలిసి షాక్‌కు గురయ్యానని తెలిపారు. పోలీసులు చేసిన తప్పుతో నిందితుడు ఆరుగురి ప్రాణాలను కడతేర్చాడని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలకు ప్రాధాన్యమిస్తామని చెబుతున్న కాంగ్రెస్ పాలనలో ఇలాంటి దుర్ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించి, మహిళల శాంతి, భద్రతలను కాపాడాలని విజయశాంతి కోరారు. కాగా, సొంత పార్టీకే చెందిన ఓ మహిళా నాయకులురాలు రాష్ట్రంలోని మహిళల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేయడం సంచలనంగా మారింది. సీఎం రేవంత్ రెడ్డి అసమర్థ పాలన వల్లే రాష్ట్రంలో నేరాలు పెరిగిపోతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా హోంమంత్రి మరొకరి కేటాయించి శాంతి భద్రతలను కాపాడాలని ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు.

# వామపక్ష విద్యార్థి సంఘాల చలో సచివాలయం ముట్టడి ఉద్రిక్తం



హైదరాబాద్, జూలై 14: ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్, వామపక్ష విద్యార్థి సంఘాల చలో సచివాలయం ముట్టడి తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. సెక్రటేరియట్ సమీపంలోకి వెళ్లిన విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో పోలీసులు, విద్యార్థి నాయకుల మధ్య తీవ్రతోపులాట చోటు చేసుకుంది. విద్యార్థులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఆ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్, అశోక్ రెడ్డి, ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధుకర్, ఏఐఎస్‌బీ రాష్ట్ర నాయకుడు సన్నీ గౌడ్, ఏఐపీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆదేపు ప్రవీణ్ కుమార్‌తో సహా అన్ని విద్యార్థి సంఘాల నాయకులను అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

# సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై పోలీస్ స్టేషన్లలో బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు



హైదరాబాద్, జూలై 14: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, బీఆర్ఎస్ నాయకులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అత్యంత వివాదాస్పద, అన్-పార్లమెంటరీ వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తీవ్రంగా ఖండించారు. సీఎం వ్యాఖ్యలను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లలో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.బీఆర్ఎస్ నాయకుల రక్తాన్ని పంటల మీద చల్లితే అదే పండుతుంది అంటూ హింసను ప్రేరేపించేలా, రాజకీయ ప్రత్యర్థులను ఉద్దేశించి సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డిపై భారతీయ న్యాయ సంహిత (దీచీూ), 2023 కింద తక్షణమే ఖీ×= నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశాయి.

# వైజాగ్ బీచ్‌లో తెలంగాణ యువతి ఆత్మహత్యాయత్నం



హైదరాబాద్, జూలై 14: విశాఖపట్నంలో ఓ తెలంగాణ యువతి ఆత్మహత్యకు యత్నించింది. ఆర్కే బీచ్ రోడ్డులో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పటించుకోవడం తీవ్ర కలకలం రేపింది. ఇది గమనించిన స్థానికులు, అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు తక్షణమే మంటలు అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితురాలిని తెలంగాణకు చెందిన లావణ్యప్రియగా పోలీసులు గుర్తించారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. బీచ్ రోడ్డులో లావణ్య ప్రియ ఒక్కసారిగా తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకుంది. మంటలు అంటుకోవడంతో ఆమె గట్టిగా కేకలు వేస్తూ రోడ్డుపైకి పరిగెత్తింది. ఇది గమనించి స్థానికులు, అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు తక్షణమే స్పందించి మంటలను అదుపులోకి తీసుకొ చ్చారు. అయితే ఈ ప్రమాదంలో యువతి చేతులు, ముఖం, తలభాగం తీవ్రంగా కాలిపోయాయని పోలీసులు వెల్లడించారు.బాధిత యువతిని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్)కు తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను ఆరా తీస్తున్నారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఏఈ



పెద్దపల్లి, జూలై 14: పెద్దపల్లి మున్సిపల్ AE సతీశ్ రూ. 2 లక్షల లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డాడు. మున్సిపల్ పరిధిలో జరిగిన పనుల బిల్లు కోసం ఓ కాంట్రాక్టర్‌ను రూ. 2 లక్షలు ఏఈ సతీశ్ డిమాండ్ చేశాడు. దీంతో అతడు ACB ని ఆశ్రయించాడు. అతడు ఏఈకి డబ్బులు ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి రెడ్ హ్యాం డెడ్‌గా పట్టుకున్నారు.

# కాలేజీ బిల్డింగ్ పై నుంచి దూకి విధ్యార్థిని ఆత్మహత్యాయత్నం



మద్దూరు,జూలై 14: ఇంటర్ విద్యార్థిని కాలేజీ బిల్డింగ్ పై నుంచి దూకి ఆత్మహత్యా య త్నానికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. ఈ విషాదకర నారాయణపేట జిల్లా మద్దూరు మండలం పెదిరిపాడులోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశా లలో చోటు చేసు కుంది. కాలేజీలోని ఓ విద్యార్థిని కళాశాల భవనం రెండో అంతస్తు పైనుంచి దూకింది. గమ నించిన తోటి విద్యార్థులు ఉపా ధ్యాయులకు సమాచార మిచ్చా రు. వెంటనే సదరు బాలికను చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జర్నలిస్టుల పిల్లలకు కేజీ టు పీజీ ఉచిత విద్య

### ● టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

హైదరాబాద్, జూలై 14: తెలంగాణలో అక్రెడిటేషన్ కార్డుతో సంబంధం లేకుండా జర్నలిస్టుల పిల్లలకు కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, వివిధ పత్రికలు, చానళ్ల్లో పని చేస్తున్న అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, తమ పిల్లలను ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదించుకోలేకపోతున్నారని అన్నారు. జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని వారి పిల్లలకు అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం జీవో జారీ చేయాలనికోరారు. అదేవిధంగా అన్ని గురుకుల విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు సీట్ల కేటాయింపులో ప్రత్యేక కోటా ఇవ్వాలని మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు.

### జర్నలిస్టుల పిల్లలకు గురుకులాల్లో ప్రత్యేక కోటా

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్య అందించే విషయాన్ని పరిశీలిస్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా అన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఏ రాష్ట్రంలోనైనా ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉచితంగా విద్యను ఇస్తున్నట్లయితే దాని వివరాలు ఇవ్వాలని ఆమె ఫెడరేషన్ ప్రతినిధులను కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిశీలిస్తానని చెప్పారు. రాష్ట్రంలో అత్యుత్తమంగా నడుస్తున్న గురుకుల విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ప్రత్యేక కోటా కింద సీట్లు ఇస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాకార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుంచెం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వి. రవికుమార్ తదితరులున్నారు.

# పోలిక్సో నిందితుడి బెయిల్ వ్యవహారంపై విజయశాంతి ఆగ్రహం..

### ● బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి..



బలగం టీవీ, హైదరాబాద్: పోక్సో కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన నిందితుడు రాజ్ కుమార్ వ్యవహారంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుడు బెయిల్‌పై బయటకు రావడానికి పోలీసుల నిర్లక్ష్యమే కారణమని ఆమెఆరోపించారు.రాజ్ కుమార్ నుంచి లంచం తీసుకుని అతని విడుదలకు కొందరు పోలీసులు సహకరి ంచారన్న సమాచారం తెలిసి తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని విజయ శాంతి పేర్కొన్నారు. పోలీసుల నిర్లక్ష్యం, తప్పిదం కారణంగానే నిందితుడు బయటకు వచ్చి ఆరుగురు ప్రాణాలను బలితీసుకున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని చెబుతు న్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి దుర్ఘటన జరగడం అత్యంత బాధాకరమని విజయశాంతి అన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా పరిగణించి, విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.అలాగే మహిళల శాంతి, భద్రతల పరిరక్షణ కోసం ప్రభుత్వం మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని విజయశాంతి విజ్ఞప్తి చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెట్టి తగిన శిక్ష విధించాలని ఆమె కోరారు.

# రహదారి ప్రమాదాల నివారణకు జిల్లాలో బ్లాక్ స్పాట్లపై విస్తృత తనిఖీలు..



### రగుడు చౌరస్తాలో రోడ్డు భద్రతా చర్యలపై ప్రత్యేక సమీక్ష: డీటీఓ శ్రీనివాస్

హైదరాబాద్, జూలై 14: జిల్లాలో రహదారి ప్రమాదాలను నివారించేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా రోడ్డు భద్రతా కమిటీ విస్తృత స్థాయిలో బ్లాక్ స్పాట్లను గుర్తించి క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాలో అత్యంత ప్రమాదకరంగా గుర్తించిన రఘుడు చౌరస్తాను కమిటీ సభ్యులు మంగళవారం సందర్శించి రోడ్డు భద్రతా పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రగుడు చౌరస్తా కరీంనగర్, కామారెడ్డి, సిరిసిల్ల, సిద్దిపేట, కలెక్టరేట్ ప్రాంతాల నుంచి వచ్చే సుమారు పది రహదారులు కలిసే ప్రధాన కూడలి కావడంతో వాహనదారులు తరచూ అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రమాదాల నివారణకు రోడ్డు మార్కింగ్స్, రంబుల్ స్ట్రిప్స్, రోడ్డు స్టడ్స్, క్రాష్ బారియర్స్, సైనేజ్ బోర్డులు వంటి రోడ్డు భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.జిల్లాలోని ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలను వేగంగా అమలు చేయడమే లక్ష్యంగా తనిఖీలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. సిరిసిల్ల డివిజన్ పరిధిలో ఎల్లారెడ్డిపేట నుంచి తంగళ్లపల్లి, నేరేళ్ల, ఇల్లంతకుంట వరకు ఉన్న అన్ని బ్లాక్ స్పాట్లను కమిటీ పరిశీలిస్తోందని తెలిపారు. అలాగే బుధవారం వేములవాడ డివిజన్ పరిధిలోని బ్లాక్ స్పాట్లను కూడా సందర్శించి పరిస్థితులను సమీక్షించనున్నట్లు వెల్లడించారు.ఈ తనిఖీల్లో రోడ్లు--భవనాల శాఖ డిప్యూటీ ఇంజనీర్ (ఆర్ అండ్ బీ) శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ ఖాదిర్ పాషా, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, ఆర్‌టీఏ సభ్యుడు సంగెతం శ్రీనాథ్‌తో పాటు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మంత్రులను కలిసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



హైదరాబాద్,జూలై14: వేములవాడ నియోజకవర్గ అభి వృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలం గాణ రాష్ట్ర సచివాలయంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహని, మైనార్టీ సంక్షేమ & పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి అజారుద్దీన్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గంలో ఆరోగ్య సేవల బలో పేతం, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సౌకర్యాల కల్ప న, అభివృద్ధి పనుల వేగవంతం, ప్రభుత్వ సంక్షేమ కార్య క్రమాల సమర్థ అమ లువంటి అంశాలను మంత్రుల దృష్టికి విప్ తీసుకెళ్లారు.

# కేజీబీవీలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

మద్దూర్, జూలై 14 : కేజీబీవీ విద్యార్థిని ఆత్మహత్యకు యత్నించిన ఘటన నారాయణపేట జిల్లాలో చోటుచేసుకున్నది. ఎంఈవో జనార్దన్‌రెడ్డి తెలిపిన వివరాలప్రకారం.. ఊట్కూర్ మండలం వల్లంపల్లికి చెందిన విద్యార్థిని మద్దూరు మండలం పెదిరిపాడ్ కేజీబీవీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది.సోమవారం సాయంత్రం బంధువునంటూ ఓ యువకుడు విద్యార్థినితో మాట్లాడేందుకు కళాశాలకు రాగా.. అక్కడే ఉన్న ఉపాధ్యాయు రాలు అతడిని మందలించి పంపించింది.కొద్దిసేపటి తర్వాత మళ్లీ కళాశాల గేటు వద్దకువచ్చిన యువకుడు విద్యార్థినితో మాట్లాడినట్టు సమాచారం. ఈ విషయాన్ని కళాశాల సిబ్బంది విద్యార్థిని కుటుంబసభ్యులకు ఫోన్‌లో తెలి పారు. తల్లిదండ్రులు మంగళవారం కళాశాలకు వచ్చి తనను మందలిస్తారన్న భయంతో కళాశాల భవనం రెండో అంతస్తుపై నుంచి కిందికిదూకింది. బాలి కను వెంటనేమద్దూరు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మహబూబ్‌నగర్‌దవాఖానకు తీసుకెళ్లగా, ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు సమాచారం.

# పోక్సో నిందితుడిని వదిలేసిన పోలీసులు?.. యాదాద్రి జిల్లాలో ఘటన



అడ్డగూడూరు, జూలై 14 : పోక్సో కేసు నిందితుడిని అరెస్టు చేయకుండా వదిలేసిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఓ బాలిక హైదరాబాద్‌లోని మలక్‌పేటలో తల్లిదండ్రులతో కలిసి నివాసం ఉంటుంది. ఈ నెల 9న అడ్డగూడూరు మండలంలోని తన అమ్మమ్మ ఇంటికి వచ్చింది. బాలెంల చైతన్య అనే యువకుడు బాలిక అమ్మమ్మ ఇంటి గోడ దూకి ఇంట్లోకి వచ్చాడు. బాలికతో అసభ్యంగా ప్రవర్తిస్తుండగా అమ్మమ్మ గుర్తించి వెంటనే సదరు వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని బాలిక అమ్మమ్మ ఆరోపించింది. తననే కేసు వాపసు తీసుకోవాలని ఒత్తిడి చేశారని పేర్కొంది.పోక్సో కేసు నిందితుడిని వదిలేశామని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు. బాలిక అమ్మమ్మ ఈ నెల 10న ఫిర్యాదు చేయగా పోక్సో కేసు నమోదు చేశామన్నారు. నిందితుడిని రిమాండ్‌కు పంపడానికి కొంత ప్రొసీజర్ ఉంటుందని తెలిపారు.ఈ నెల 13న భువనగిరిలోని భరోసా సెంటర్‌కు పిలిచి మహిళా ఎస్సై ద్వారా బాలిక స్టేట్‌మెంట్ రికార్డు చేసి ఆమె చిన్నమ్మ వాళ్ల ఇంటికి పంపించామని తెలిపారు. బాలిక అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి వెళ్లిపోయినట్టు సీసీ టీవీలో రికార్డు అయినట్టు పోలీసులు చెప్పారు. చైతన్య తీసుకెళ్లినట్టు మలక్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కిడ్నాప్ కేసు నమోదైనట్టు పేర్కొన్నారు. బాలిక, చైతన్య కోసం పోలీస్ బృందాలు గాలిస్తున్నట్టు తెలిపారు.

(మొదటిపేజీ తరువాయి)

# తెలంగాణ ప్రయోజనాలే లక్ష్యం..



ఛాలెంజ్ ఫండ్ కింద తీసుకునే విషయంలో కేంద్ర అప్రూవల్ లెటర్ ఇవ్వాల్సి ఉందన్నారు. ఎంపీలు ఈ విషయంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ని కలిసి విజ్ఞప్తి చేయాలని సూచించారు.అంతరాష్ట్ర నదీ జలాల విషయమై ఇటీవల కర్ణాటకలో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో ఏపీ, కర్ణాటక ముఖ్యమంత్రులతో చర్చించిన అంశాలను ఎంపీలకు వివరించారు. తుంగభద్ర నుంచి తెలంగాణకు 15.09 టీఎంసీల నీరు రావలసి ఉన్నా పూడికతో 5 టీఎంసీలకు మించి రావడం లేదన్నారు. డ్యామ్‌తో పాటు కాలువల్లో పూడిక తొలగింపునకు ఏపీ, కర్ణాటక సహకరించేలా ఒప్పించాలని కేంద్ర మంత్రిని కోరామని, ఈ విషయంపై ఎంపీలు కేంద్ర మంత్రిని కలసి పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. నదుల అనుసంధానంలో గోదావరి నుంచి నాగార్జున సాగర్‌కు నీళ్లు తీసుకునే విషయంలో ఛత్తీస్‌గఢ్‌ను ఒప్పించే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి తెలిపారు. గోదావరిలో ఛత్తీస్‌గఢ్‌కు 300 టీఎంసీల వాటా ఉందని, వాటిని ఛత్తీస్‌గఢ్ వాడుకోవడం లేదన్నారు. భవిష్యత్‌లో 160 టీఎంసీలు వాడుకున్నా 143 టీఎంసీలు మిగులు ఉంటాయన్నారు. అందులో తెలంగాణకు 43 టీఎంసీలు లభించే అవకాశం ఉందన్నారు.గోదావరి నుంచి ఏపీ ప్రాంతం మీదుగా తమిళ నాడు, కర్ణాటక, కేరళకు నీరు తీసుకెళ్లే గోదావరి–కావేరి అనుసంధానం ఉందన్నారు. ఈ విషయంలో ఎంపీలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఇక్కడ నీళ్లు ఛత్తీస్‌గఢ్ వి అయితే నిధులు కేంద్రానివని, ఆ రెండింటిని తెలంగాణకు అనుకూలంగా సాధించాలని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించిన ప్రాజెక్టులకు ఏపీ నిరభ్యంతర పత్రాలు (ఎన్‌వోసీ) ఇవ్వాల్సి ఉందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ విషయంపైనా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్, ఏపీ ముఖ్యమంత్రి తో చర్చించామన్నారు. వారు సూత్రప్రాయంగా అంగీకరించారని, ఎన్‌వోసీలు వస్తే వాటికి ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని చెప్పారు.తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు సంబంధించి 150–151 అడుగుల్లో నిర్మించేందుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తో భేటీ అవుదామని ఎంపీలకు సూచించారు.శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి బెంగళూరు, చెన్నై, ముంబయిలకు వెళ్లే బుల్లెట్ రైళ్లకు సంబంధించి ఎలైన్‌మెంట్లు కొలిక్కివచ్చాయని సమావేశంలో వివరించారు. ఆదిలాబాద్ డిఫెన్స్ ఎయిర్‌పోర్ట్, వరంగల్ ఎయిర్‌పోర్ట్‌లకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేశామని తెలిపారు. ఈ ఎయిర్‌పోర్టుల్లో ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాలింగ్), ఎయిర్ కార్గోలు ఏర్పాటు చేయాలని కోరుతున్నామని, ఈవిషయంపైనా ఎంపీలు దృష్టిసారించాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వంతో సహకరిస్తున్నామని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ఎంపీలకు అవసరమైన సమాచారం అందించడానికి ఢిల్లీ తెలంగాణ భవన్‌లో కోఆర్డినేషన్ కు ఐఏఎస్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్‌ను నియమించిన విషయాన్ని ప్రస్తావించారు. పెండింగ్ అంశాలకు సంబంధించి ఏ సమాచారం కావాలన్నాఆయన దగ్గర నుంచి తీసుకోవచ్చని సూచించారు. అన్ని పార్టీల ఎంపీలను సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ఎంపీల కన్వీనర్ డాక్టర్ మల్లు రవికి సీఎం సూచించారు. సమావేశంలో ఎంపీలు పలు అంశాలను ప్రస్తావించారు.ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్, ఈటల రాజేందర్, కుందూరు రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘురాం రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# ఎత్తిపోత డిమాండ్‌కు కట్టుబడి ఉన్నా

ఆ దిశగా దృష్టి సారించాలని సూచించారు.ఎన్టీపీసీ, సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలు నిరంతరాయంగా పనిచేయాలంటే తప్పనిసరిగా నీళ్లు కావాలని, కాబట్టి ప్రభుత్వం ఆలస్యం చేయకుండా నీటిని లిఫ్ట్ చేయాలని కోరారు. ప్రాజెక్టుల భద్రతకు సంబంధించి అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు ఇప్పటికే గ్రౌటింగ్ పనులు పూర్తిచేశారని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నివేదికలో కూడా స్పష్టంగా ఉన్నదని గుర్తుచేశారు.సాంకేతిక నివేదికలను ఆధారంగా చేసుకొని, తెలంగాణ రైతాంగ ప్రయోజనాల కోసం కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోసే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. రాజకీయాల కోసం భేషజాలకు పోయి రాష్ట్ర పాలకులు రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని, వారిని అవస్థల పాలు చేయొద్దని ఈ సందర్భంగా ఈటల రాజేందర్ హితవు పలికారు.

# ఏసీబీకి పట్టుబడ్డ పెద్దపల్లి మున్సిపల్ ఏఈ

పనులకు సంబంధించి ఓ కాంట్రాక్టర్‌కు రూ.12.28 లక్షల బిల్లు రావాల్సి ఉంది. దీనికోసం రూ.4.50 లక్షలు ఇస్తేనే ఫైల్‌ను ఫార్వర్డ్ చేస్తానని ఏఈ డిమాండ్ చేశారు. మంగళవారం రంగంపల్లిలోని ఏఈ తన నివాసంలో కాంట్రాక్టర్ నుంచి రూ.2 లక్షల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏఈ ఇంట్లో సోదాలు నిర్వహించి, ఆధారాలులేని రూ. 32 లక్షలు సీజ్ చేశారు. నిందితుడిని కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నట్టు వెల్లడించారు.

# హెర్మూజ్‌లో రెండు నౌకలపై ఇరాన్ దాడి

పనిచేస్తున్న భారతీయుడొకరు మరణించాడు.మరో ఆరుగురు భారతీయులు, ఇద్దరు ఉక్రెయినియన్లు గాయపడ్డారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. ఈ దాడితో రెండు నౌకలు నిప్పంటుకోవడంతో తీవ్రంగా దెబ్బతిన్నాయి. కాగా, భారత నావికుడు మృతిపై సమాచారం అందిందని, పరిస్థితిని దగ్గరగా పరిశీలిస్తున్నామని, భారత దౌత్యకార్యాలయం ప్రకటించింది. గాయపడ్డ నావికుల కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని అందజేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపింది. ఈ ఘటనతో డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ మహ్మద్ జావెద్ హొస్సెనీతో పాటు ఇరాన్ దౌత్యవేత్తలను ఢిల్లీలోని విదేశాంగ శాఖ సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి 28 నుంచి ఇప్పటి వరకు ఇరాన్–అమెరికా యుద్ధంలో 13 మంది భారతీయులు మృతి చెందారని, ముగ్గురు గల్లంతయ్యారని విదేశాంగ శాఖ వర్గాలు మంగళవారం తెలిపాయి. పరిస్థితిని భారత్ నిశితంగా పరిశీలిస్తున్నదని..హెర్మూజ్ జల సంధిలో సురక్షితమైన, ఆటంకాలు లేని నౌకాయానం కొనసాగాలని పిలుపునిచ్చింది. ఈ వారపు మీడియా సమావేశంలో విదేశాంగ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మాట్లాడుతూ తాజాగా రెండు భారత వాణిజ్య నౌకలపై దాడి జరిగి ఒక భారత నావికుడు చనిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు.

# కేంద్ర మంత్రులతో సీఎం భేటీ

ఏర్పాటుచేయాలని, కాకతీయ సంస్కృతికి ప్రతిబింబంగా విమానాశ్రయ రూపకల్పన ఉండాలని సూచించారు. ఇప్పటికే భూసేకరణ పూర్తయినందున వెంటనే టెండర్లు పిలిచి, 2028 జూన్ 2 నాటికి పనులు పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుందని తెలిపారు.హుస్సేన్‌సాగర్–ప్రకాశం బ్యారే జీ మధ్య సీ ప్లేన్ సేవలను పరిశీలించాలని కూడా ప్రతిపాదించారు. ఇక నితిన్ గడరీతో జరిగిన సమావేశంలో రీజినల్ రింగ్‌రోడ్(ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి కేంద్ర కేబినెట్ అనుమతి ఇచ్చి వెంటనే పనులు ప్రారంభించాలని, దక్షిణ భాగానికీ అనుమతులు మంజూరు చేయాలని సీఎం కో రారు. ఫ్యూచర్‌సిటీ–అమరావతి–బందర్ పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ హైవే, మన్ననూరు–శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్, హైదరాబాద్–మంచిర్యాల మధ్య ప్రత్యామ్నాయ ఆరు వరుసల జాతీయ రహదారికి అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు.

# పాలమూరు 'కేసీఆర్ పంపు'నకు మళ్లీ వెట్‌రన్

వారం రోజులుగా కసరత్తు చేస్తున్నారు.సోమవారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినా విజయవంతం కాలేదు. మంగళవారం మరోసారి ప్రయత్నించి ఎట్టకేలకు విజయవంతంగా ఎత్తిపోతలు నిర్వహించారు. మంగళవారం సరిగ్గా సాయంత్రం 5.55 గంటలకు ఒక పంప్‌ను 19సెకండ్ల పాటు ఆన్ చేశారు. ఆ తర్వాత 6.20 గంటలకు నుంచి 7.20 గంటల వరకు పంప్‌ను ఏకధాటిగా గంట పాటు రన్‌చేశారు. గంట వ్యవధిలోనే రిజర్వాయర్‌లోకి 0.1టీఎంసీ నీటిని ఎత్తిపోశారు. పంప్‌హౌస్‌లోని మిగతా పంపులను సైతం వెట్న్ చేసేందుకు కసరత్తు చేస్తున్నామని ఇరిగేషన్ శాఖ అధికారులు వెల్లడించారు.

# విద్యార్థుల పోరు..తోకముడిచిన సర్కార్!

- నాంపల్లి ప్రాంగణం ప్రైవేట్‌కు అప్పగింతపై యూటర్న్
- ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేసిన విశ్వవిద్యాలయం
- ప్రజల ఆస్తిని ప్రైవేట్‌కివ్వడంపై అభ్యంతరం తెలిపిన వర్సిటీ
- 'ప్రైవేట్‌కు ఇవ్వబోం' అని స్పష్టం చేసిన కాంగ్రెస్ సర్కార్
- తెలుగు యూనివర్సిటీ పరిరక్షణ సమితి హర్షాతిరేకం



**హైదరాబాద్, జూలై 14:** విద్యార్థుల పోరాటం నేపథ్యంలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి ప్రాంగణాన్ని ప్రైవేట్ సంస్థకు అప్పగించాలన్న నిర్ణయంపై సర్కార్ వెనక్కి తగ్గిం ది. ఉవ్వెత్తున ఎగిసిన విద్యార్థుల ఉద్య మం, మేధావులు, సాహితీవేత్తలు, తెలుగు భాషాభి మానుల నుంచి తీవ్ర వ్యతిరేకతతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ప్రైవేట్ వ్యక్తులకిచ్చే ప్రతిపాదనను ఉపసంహరించుకున్నది. మంగళవారం వర్సిటీ అధికారులతో స చివాలయంలో సమీక్షించిన సర్కార్.. నాంప ల్లి ప్రాంగణాన్ని ఎట్టిపరిస్థితు ల్లో ప్రైవేట్‌కు ఇ వ్వబోమని స్పష్టం చేసింది. విద్యార్థుల ప్రయోజనాలకు భంగం కలిగించే నిర్ణయాలు తీసుకోబో మని వెల్లడించింది. విద్యార్థులు ఆందోళన చెందవద్దని పేర్కొన్నది. అనంతరం వీసీ ఆచా ర్య నిత్యానందరావు నాంపల్లి ప్రాంగణంలోని దీక్షా శిబిరాన్ని సందర్శించి ప్రభుత్వ నిర్ణయా న్ని ప్రకటించారు. దీంతో వర్సిటీ పరిరక్షణ సమితి సభ్యులు హర్షం వ్యక్తంచేశారు.

**15 రోజులుగా పోరాటం..**తెలుగు యూనివర్సిటీ నాంపల్లి ప్రాంగణాన్ని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టనున్నారన్న వార్తలు కలకలం సృష్టించిన విషయం తెలిసిం దే. ఈ ప్రాంగణంలోని గ్రౌండ్‌ఫ్లోర్‌ను ఆద్యకళా మ్యూజియానికి కట్టబెట్టేందుకు ప్రయత్నాలపై విద్యార్థులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తంచేశాయి. క్యాంపస్‌లో ఆందోళనలు చేశాయి. అన్నివర్గాలు కలిసి పోరుబాట పట్టారు. ఏబీవీపీ సహా పలు విద్యార్థి సంఘాలు కలిసి 15 రోజులపాటు నాంపల్లి, బాచుపల్లి క్యాంపస్‌లలో ఉద్యమించారు. బోధన, బోధనేతర సిబ్బంది ఉద్యమానికి మద్దతు పలికారు.

**సెక్రటేరియట్‌లో సంప్రదింపులు..**తాజా పరిణామాలపై వర్సిటీ అధికారులు, ఇంటెలిజెన్స్ విభాగాలు సర్కార్‌కు వేర్వేరు నివేదికలు సమర్పించాయి. విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా సెక్రటేరియట్‌లో ఉన్నతస్థాయి సమావేశమై ఆ స్థలాన్ని ప్రైవేట్‌కు అప్పగింత వల్ల ఏర్పడే ప్రతికూలతలను ప్రభుత్వానికి నివేదించారు. సోమవారం ఇంటెలిజెన్స్ విభాగం నాంపల్లి ప్రాంగణాన్ని సందర్శించి స మగ్ర నివేదిక సర్కార్‌కు అందించింది. ఆద్యకళా మ్యూ జి యానికి కేటాయింపు ప్రతిపాదనను ఉపసంహరించు కోవా లని మంగళవారం విద్యాశాఖకు నివేదికను సమర్పించింది. నాంపల్లిలోని గ్రౌండ్‌ఫ్లోర్‌ను ఆది ధ్వని ఫౌండేషన్‌కు అప్పగించే విషయంపై పర్యాటక, సాంస్కృతికశాఖ స్పె షల్ సీఎస్ వాణీప్రసాద్ ఓ లేఖ రాయగా, ఈ లేఖపై యూ నివర్సిటీ నివేదికను అందజేసింది. ఎట్టిపరిస్థితుల్లో నాంపల్లి ప్రాంగణాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడం కుదరదని నివేదికలో పేర్కొన్నది. విద్యార్థులు, కళాకారులు, అధ్యాప కులు తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్టు సర్కార్‌కు సూచించింది. వీటిని పరిగణనలోకి తీసుకున్న సర్కార్, నాంపల్లి ప్రాంగణాన్ని ప్రైవేట్‌కు ఇవ్వడం లేదని స్పష్టతనిచ్చింది.


# 'సర్' గడువు పొడిగించాలి

- క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలు విఫలం
- టెక్నికల్‌గా కూడా కొన్ని అనుమానాలు
- ఓటర్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులపై
- సీఈవోకు బీఆర్ఎస్ సర్ కమిటీ ఫిర్యాదు



**హైదరాబాద్, జూలై 14:** రాష్ట్రంలో చేపట్టిన ఓటర్ల జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమం లో అనేక లోపాలు దొర్లుతు న్నాయని, వీటిని నివారించేందుకు గడువును వెంటనే పొడిగించాలని బీఆర్ఎస్ సర్ కో–ఆర్డినేషన్ కమిటీ డిమాండ్ చేసింది. బీఆర్‌కే భవన్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) సుదర్శన్‌రెడ్డిని కమిటీ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. అనం తరం మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ ఓటర్ల సవరణ కోసం ఎన్నికల కమిషన్ కేటాయించిన సమయం ఏమాత్రం సరి పోదని, గడువును మరికొంత కాలం పొడిగిం చాలని సీఈవోను కోరినట్టు తెలిపారు.ఈ విషయ మై సీఈవో సుదర్శన్‌రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. మా పార్టీ తరఫున కూడా కేంద్ర ఎన్నికల కమిషనర్‌ను స్వయం గా కలిసి పరిస్థితిని వివరించాం. కానీ వారి నుంచి ఎలాంటి స్పందన లేదు. ఈ మొత్తం ప్రక్రియ ఒక ప్రహసనంగా మారింది' అని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియపై సాంకేతిక పరంగా తమకు కొన్ని అనుమానాలు ఉన్నాయని, వాటిపై ఎన్నికల కమిషన్ ను కొన్ని ప్రశ్నలు అడిగినా ఇప్పటివరకు ఎలాంటి సమాధానం రాలేదని మండిపడ్డారు. ఇప్పటికే అనేక పిటిషన్లు దాఖలయ్యాయని, వాటన్నింటినీ ఎన్నికల కమిషన్ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఓటర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, కచ్చితంగా గడువును పొడిగించి, పెండింగ్‌లోని ఫిర్యాదులు, పిటిషన్లను తక్షణమే క్లియర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ, పార్టీ నాయకులు సుమిత్రానంద్, సతీశ్ రెడ్డి, అభిలాశ్ రంగినేని తదితరులు పాల్గొన్నారు. మరోవైపు మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా సుద ర్శన్‌రెడ్డిని కలిసి సర్‌పై వినతిపత్రం అందజేశారు.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు



**హైదరాబాద్, జూలై 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ భారీ నష్టాలతో ముగిశాయి. పశ్చిమాసియాలో పెరుగుతున్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. దాంతో అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి వెల్లువెత్తింది. ముఖ్యంగా ప్రభుత్వరంగ బ్యాంకులు, రియల్టీ , ఆటో స్టాక్స్ లో భారీగా నష్టాలు నమోదయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్‌ఈ సెన్సెక్స్ 561.46 పాయింట్లు నష్టపోయి 77,054.94 వద్ద స్థిరపడింది. అలాగే ఎన్ఎస్‌ఈ నిఫ్టీ 159 పాయింట్లు క్షీణించి 24,052.05 వద్ద ముగిసింది.అంతర్జాతీయంగా నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. కొన్ని రక్షణాత్మక రంగాల షేర్లు నిలదొక్కుకున్నప్పటికీ కీలక రంగాల్లో అమ్మకాల ఒత్తిడి సూచీల పతనానికి దారితీసింది. నిఫ్టీలో హెచ్‌సీఎల్ టెక్, శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ షేర్లు ఎక్కువగా నష్టపోయి సూచీపై భారం మోపాయి. ఈ బలహీనత బ్రాడర్ మార్కెట్లకు కూడా విస్తరించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.44 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.01 శాతం మేర నష్టపోయాయి.రంగాల వారీగా చూస్తే దాదాపు అన్ని సూచీలు నష్టాల్లోనే ట్రేడయ్యాయి. నిఫ్టీ రియల్టీ, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, నిఫ్టీ ఆటో అత్యధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అయితే ఈ ప్రతికూల ధోరణికి భిన్నంగా నిఫ్టీ ఫార్మా ఇండెక్స్ లాభాలతో ముగిసింది. మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి కారణంగా ఇన్వెస్టర్లు ఫార్మా వంటి సురక్షిత రంగాల వైపు మొగ్గు చూపినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కార్పొరేట్ ఫలితాలు సానుకూలంగా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ ఉద్రిక్తతలు మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయి.

# పారాక్వాట్ నిషేధం హర్షణీయం

## మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్




**హైదరాబాద్, జూలై 14 :** ప్రమాదకరమైన గడ్డి మందు పారాక్వాట్ లాంటి విషపూరిత రసాయ నాలపై నిషేధం విధించడం ప్రజారోగ్య పరిరక్షణలో కీలక మైలురాయి అని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పేరొన్నారు. దేశవ్యాప్తంగా పారా క్వాట్ వినియోగాన్ని నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడాన్ని ఆయన స్వాగతించారు. గతంలోనే తమ పోరాటాన్ని గుర్తించి కేంద్రం కంటే ముందే తెలంగాణ ప్రభుత్వం పారాక్వాట్‌ను నిషేధించిందని వినోద్ కుమార్ గుర్తుచేశారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల దేశంలోని రైతాంగానికి, ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. పారాక్వాట్‌పై నిషేధం కోసం ఆయన ప్రముఖ వైద్యుడు మహేశ్‌రెడ్డితోపాటు పలు సామాజిక సంస్థలు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ)తో కలిసి ఆయన ఏడాది కాలంగా నిరం తర పోరాటం చేశారు. ఈ ప్రయ త్నాలు ఫలించి కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకోవడంపై వినోద్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు.

# సీఎం నివాసం ముట్టడికి యత్నం

## 20 మంది సిద్దాపూర్ వాసులపై కేసు నమోదు

**హైదరాబాద్, జూలై 14:** తమ గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నివాసం ముట్టడికి యత్నించిన సిద్దాపూర్ వాసులపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్య తిరేక కమిటీతోపాటు ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన 20 మంది కార్య కర్తలు సోమవారం జూబ్లీహిల్స్ రోడ్ నంబర్–36కు చేరుకు న్నారు.అక్కడి నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు యత్నించిన ఆందోళనకారులను పోలీసులు అడ్డుకుని వారిని మధురానగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనుమతి లేకుండా సమావేశమయ్యారని జూబ్లీహిల్స్ ఎస్సై జగదీశ్ ఇచ్చిన ఫిర్యాదుతో 20 మంది ఆందోళనకారులపై బీఎన్ఎస్ 170 సెక్షన్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# మళ్లీ చురుకుగా రుతుపవనాలు..



## నేటి నుంచి ఈ నెల 19 వరకు వర్షాలు

**హైదరాబాద్,జూలై14 :** పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన వాతా వరణ వ్యవస్థ ప్రస్తుతం బంగాళాఖాతం దిశగా పయనిస్తుందని వాతావరణశాఖ తెలిపింది. దీని ప్రభావంతో దేశంలో కొంత కా లంగా బలహీనపడిన నైరుతి రుతుపవనాలు మళ్లీ పుంజుకో నున్నాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. బంగాళాఖాతంలో జరుగుతున్న మార్పులతో సముద్రపు గాలులు బలంగా వీస్తూ దట్టమైన మేఘాలు అలుముకోనున్నట్టు తెలిపారు. రెండు మూడు రోజుల్లో ఇది మరింత బలపడి అల్పపీ డనంగా మారే అవకాశం ఉన్నదని, ఇది క్రమంగా ఒడిశా, బెంగాల్ తీరాల వైపు పయనించి తూర్పు భారతదేశంలో వర్షాలు కురవనున్నట్టు వెల్లడించారు. జూలై మొదటి వారంలో దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో వర్షాలు కురిసినా.. ఆ తర్వాత రుతుపవనాల్లో స్తబ్ధత ఏర్పడింది.దీంతో దేశవ్యాప్తంగా వర్షపాతం సాధారణం కంటే పడిపోవడమే కాకుండా, ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఈ పరిస్థితుల్లో బంగాళాఖాతంలో మారిన పరిస్థితులు ఊరటనిచ్చే అవకాశాలున్నాయని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ఉత్తర, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. నేటి నుంచి మొదలయ్యే వర్షాలు గురువారం జోరందుకుంటాయని, జూలై 19 వరకు కొనసాగుతాయని అంచనావేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలి..



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ మహేష్ బీ. గీతేకు వినతిపత్రం అందజేశారు. తోట ఆగయ్య మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలోని చెరువులు ఎండిపో తున్నాయని, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటిని విడుదల చేయాలని కోరిన సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అనుచితంగా ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ నేతలను కించపరిచేలా సీఎం వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయా లని కోరుతూ జిల్లా ఎస్పీకి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

## డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించిన డీఎంహెచ్ఓ



**బలగం టీవీ,రాజన్నసిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చంద్రంపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నివాస ప్రాంతాలు, నీటి నిల్వలు, కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, టైర్లు, దోమలు వృద్ధి చెందే అవకాశమున్న ప్రదేశాలను పరిశీలించి, దోమల నివారణ చర్యలు సక్రమంగా అమలు చేయాలని సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బంది కి సూచనలు చేశారు. గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి మంగళవారం, శుక్రవారం వారానికి రెండు రోజులు తప్పనిసరిగా డ్రై డే పాటించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటి పాత్రలను శుభ్రపరచి మూతపెట్టాలని, కూలర్లలోని నీటిని తరచూ మార్చాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించడానికి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. జ్వరం, తలనొప్పి, ఒళ్లునొప్పులు లేదా ఇతర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య సేవలు పొందాలని ప్రజలకు సూచించారు. ప్రజల సహకారంతోనే దోమల నివారణ చర్యలు విజయవంతమవుతాయని డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎమ్ ఎల్ హెచ్ పి డాక్టర్ స్రవంతి మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్లు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అల్మాస్ పూర్ గ్రామంలో వెలగని విద్యుత్ వీధి దీపాలు..

**-పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు**

**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:**



ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ గ్రామంలో గత కొద్ది రోజులుగా విద్యుత్ వీధి దీపాలు వెలగకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో విద్యుత్ సమస్య నెలకొనడంతో విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసిన స్పందించడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. గ్రామంలో ఉన్న సమస్య తెలియడంలేదని విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్య సమాధానాలు ఇస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. రాత్రి వేళలో రోడ్డుపై నడవాలంటే నడవలేని పరిస్థితి నెలకొందని విషపురుగుల బారిన పడే అవకాశం ఉన్నందున వెంటనే అధికారులు స్పందించి సమస్యను తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం..

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 29 ఫిర్యాదులు స్వీకరణ..**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 29 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## టీపీయూఎస్ ఉపాధ్యాయుల ధర్నాకు బీజేపీ సంఘీభావం..

**– ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి..**

**– బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**




రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (TPUS) జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ నిర్వహించిన ధర్నాకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు కొత్త ప్రయోజనాలు కోరడం లేదని, చట్టబద్ధంగా తమకు రావాల్సిన హక్కులు, బకాయిలు, అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలును మాత్రమే కోరుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించిన ఆయన, ఉపాధ్యాయ సంఘాలు పలుమార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కూడా కోరారు. టిపియూఎస్ నాయకులు తమ ప్రధాన డిమాండ్లను పునరుద్ఘాటించారు. వాటిలో పీఆర్సీ నివేదిక విడుదల, 51 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించడం, పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఆర్‌డీఏ ప్రకటించడం, పెన్షన్ బెనిఫిట్స్ మంజూరు, కేజీబీవీ మరియు ఎస్ఎస్‌సీ సిబ్బందికి సమ్మె కాలపు వేతనాలు, జీఓ నెం.19 అమలు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం (OPS) అమలు వంటి అంశాలు ఉన్నాయి. ఉపాధ్యాయ సంఘం సమర్పించిన వినతులను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి, కేంద్ర ప్రభుత్వానికి అవసరమైన సిఫారసులు చేయిస్తామని రెడ్డబోయిన గోపి తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి బీజేపీ ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధుల ద్వారా ప్రత్యేక వినతిపత్రాన్ని సమర్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, రాష్ట్ర నాయకుడు, వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్ శంకర్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భాష విద్యార్థికి సులభంగా అర్థం కావాలి..

**-నిత్య జీవితంలో ఆ పదాలు వినియోగించేలా సామర్థ్యాలు మెరుగు పడాలి..**

**-పిల్లలు ఆసక్తితో బడికి వచ్చేలా బోధించాలి..**

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**



తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి సులభంగా అర్థం అయ్యేలా ఉపాధ్యాయులు భాషను బోధించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ లో భాగంగా ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ శిక్షణ ఇస్తుండగా, మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి కూర్చుని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విన్నారు. ప్రతి సారి బోధించే ఉపాధ్యాయులు విద్యార్థుల స్థానంలో కూర్చుని పాఠాలు వినడం, వారి అనుభవాలను, శిక్షణ ప్రక్రియపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

అలాగే ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గీతా నగర్ సిరిసిల్ల, ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు శిక్షణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, ప్రాథమిక స్థాయి ఎంఆర్ పీలకు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ అంశాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేటలో శిక్షణ కొనసాగుతున్నది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధ్యాయులకు అందించే ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ ఎంతో మేలు చేకూరుస్తుందని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశం రోజు వారి బోధనలో ఉపయోగించాలని సూచించారు. విద్యార్థి కేంద్రీకృత, వివిధ రంగులు ఉపయోగిస్తూ.. కృత్యదార బోధన చేయాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తెలుగు, ఇంగ్లీష్, హిందీ పదాలు సులభంగా నేర్చుకునేలా బోధించాలని ఆదేశించారు. రోజు వారి జీవితంలో భాగంగా వినియోగించే పదాలు, అంకెలు, పండ్లు, ఇతర విషయాలు సులభంగా నేర్చుకునేలా బోధించాలని తెలిపారు. బోధనలో టీఎల్ఎంలు వినియోగించి.. విద్యార్థులు ఆసక్తితో బడికి వచ్చేలా వివరించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఇంగ్లీష్, మ్యాథ్స్ ఇతర అంశాల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలు మెరుగు అయ్యేలా తీర్చిదిద్దాలని పిలుపు నిచ్చారు. ఉపాధ్యాయులందరూ శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని తరగతి గదిలో అమలు చేయాలని, మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, తహసీల్దార్ మహేష్, విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కేసుల దర్యాప్తు వేగవంతం చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలి..

**-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**



ప్రతి కేసులో దర్యాప్తును వేగవంతం చేసి, శాస్త్రీయ ఆధారాలతో నాణ్యమైన విచారణ చేపట్టి నిందితులకు శిక్షలు పడేలా ప్రతి అధికారి కృషి చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశించారు. మంగళవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో సిరిసిల్ల సబ్‌డివిజన్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, నిందితుల అరెస్టులు, నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు, శాంతిభద్రతల నిర్వహణ, పోలీసు సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు.

ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి కేసులో శాస్త్రీయ,సాంకేతిక ఆధారాలు,ఫోరెన్సిక్ సాక్ష్యాలు, డిజిటల్ ఎవిడెన్స్‌ను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. నాణ్యమైన దర్యాప్తు ద్వారానే కోర్టుల్లో నిందితులకు శిక్షలు పడతాయని, బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి, చట్టపరిధిలో బాధితులకు సత్వర న్యాయం అందించాలని అధికారులను ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో అనుమానితులు, పాత నేరస్తులు, రౌడీషీటర్లను మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా తప్పనిసరిగా తనిఖీ చేసి నేరాల నియంత్రణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతను వినియోగిస్తూ నేరాలను వేగంగా ఛేదించి బాధితులకు సత్వర న్యాయం అందించాలన్నారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలు అయిన గంజాయి,గుడుంబా, పేకాట,పిడిఎస్ రైస్,అక్రమ ఇసుక రవాణా వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచి దాడులు నిర్వహించి వాటికి అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, సీఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, మొగిలి, మధుకర్, ఆర్ఐ సురేష్, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నివారణకు జిల్లాలో బ్లాక్ స్పాట్లపై విస్తృత తనిఖీలు..

**రగుడు చౌరస్తాలో రోడ్డు భద్రతా చర్యలపై ప్రత్యేక సమీక్ష: డీటీఓ శ్రీనివాస్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**



జిల్లాలో రహదారి ప్రమాదాలను నివారించేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా రోడ్డు భద్రతా కమిటీ విస్తృత స్థాయిలో బ్లాక్ స్పాట్లను గుర్తించి క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాలో అత్యంత ప్రమాదకరంగా గుర్తించిన రఘుడు చౌరస్తాను కమిటీ సభ్యులు మంగళవారం సందర్శించి రోడ్డు భద్రతా పరిస్థితులను సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రగుడు చౌరస్తా కరీంనగర్, కామారెడ్డి, సిరిసిల్ల, సిద్దిపేట, కలెక్టరేట్ ప్రాంతాల నుంచి వచ్చే సుమారు పది రహదారులు కలిసే ప్రధాన కూడలి కావడంతో వాహనదారులు తరచూ అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రమాదాల నివారణకు రోడ్డు మార్కింగ్స్, రంబుల్ స్ట్రిప్స్, రోడ్డు స్టడ్స్, క్రాష్ బారియర్స్, సైనేజ్ బోర్డులు వంటి రోడ్డు భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. జిల్లాలోని ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలను వేగంగా అమలు చేయడమే లక్ష్యంగా తనిఖీలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. సిరిసిల్ల డివిజన్ పరిధిలో ఎల్లారెడ్డిపేట నుంచి తంగళ్లపల్లి, నేరెళ్ల, ఇల్లంతకుంట వరకు ఉన్న అన్ని బ్లాక్ స్పాట్లను కమిటీ పరిశీలిస్తోందని తెలిపారు. అలాగే బుధవారం వేములవాడ డివిజన్ పరిధిలోని బ్లాక్ స్పాట్లను కూడా సందర్శించి పరిస్థితులను సమీక్షించనున్నట్లు వెల్లడించారు. ఈ తనిఖీల్లో రోడ్లు–భవనాల శాఖ డిప్యూటీ ఇంజనీర్ (ఆర్ అండ్ బీ) శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ ఖాదిర్ పాషా, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, ఆర్‌టీఏ సభ్యుడు సంగెతం శ్రీనాథ్‌తో పాటు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోరుతూ ఇల్లంతకుంటలో కళాశాలల బంద్...




**-ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర..**

**-ఇల్లంతకుంట మండలంలో కళాశాలలు బంద్ విజయవంతం..**

**ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద వంశీకృష్ణ**

**బలగం టీవీ, ఇల్లంతకుంట:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ABVP) తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఎబివిపి ఇల్లంతకుంట శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలలో బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద వంశీకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, 4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇక్కడి విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలసవెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తుంగలో తొక్కుతూ పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నదని, మా ప్రభుత్వంలో బకాయిలు చెల్లించడంతో పాటుగా, గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజులు చెల్లిస్తామని చెప్పిన నేటి ముఖ్యమంత్రి తానే విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ విషయం కోర్టు మెట్లు ఎక్కిందనీ అన్నారు. ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వం కలిసి ఆడుతున్న నాటకంలో విద్యార్థులు బలి అవుతున్నారని, బడ్జెట్ కాలేజిలు సైతం మూతపడుతున్నాయని, పొట్టకూటి కోసం లెక్చరర్ గా మారిన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ అనేవి విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం వేసే బిక్ష కాదన్నారు. రీయింబర్స్ మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నారని, నిరసన చేస్తే లాఠీచార్జీలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని, కానీ తెలంగాణ విద్యార్థులకు ఇవి కొత్తేమీ కాదన్నారు. రేవంత్ రెడ్డి మాట తప్పారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని, లేకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి అంకురార్పణ చేస్తామని, అన్ని కళాశాల ప్రాంగణాలు, విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలై కాంగ్రెస్ పార్టీకి మరణశాసనం రాస్తామన్నారు. పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ రాక్షసానందం పొందుతున్న రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అభిషేక్, అజయ్, విష్ణు, అరవింద్, రిషి, చరణ్, ప్రవీణ్, అరుణ్, కుమార్, సలీం, ప్రవళికతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.




# క్షయ వ్యాధి, లెప్రసీ కేసులను గుర్తించాలి

**- హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్**

**బలగం టీవీ, హైదరాబాద్**

క్షయ వ్యాధి, లెప్రసీ కేసులను గుర్తించి రిజిస్ట్రేషన్ చేసి నమోదు చేయాలనీ, వారందరికీ ఆరోగ్య సేవలందించాలని హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు. జంగంమెట్ క్లస్టర్ పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, బస్తీ దవాఖాన, ఆర్ బీ ఎస్ కేకు చెందిన వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో మంగళవారం సంతోష్ నగర్‌లోని ఓవైసీ హాస్పిటల్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజారోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. గర్భిణుల సంరక్షణ,సేవలు, శిశు టీకాలు, అంటువ్యాధుల నివారణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగీ, చికున్ గునియా పై ఇంటింటి ఆరోగ్య సర్వేలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. టీబీ రోగులకు నిక్షయ్ పోషన్ యోజన ద్వారా ఇచ్చే పేమెంటును సత్వారమే అందించాలి సూచించారు. గర్భిణులు, హెచ్ఐవీ ఎయిడ్స్ రోగులు ఏఆర్‌టీ సెంటర్లకు వెళ్లి చికిత్స తీసుకునే విధంగా సిబ్బంది పని చేయాలని సూచించారు.

ఓపీ సేవలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటలకు నిర్వహించాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్స్, సూపర్‌వైజరీ సిబ్బంది తప్పకుండా అన్ని ఆరోగ్య కార్యక్రమాలను పర్యవేక్షణ చేసి ఫీల్డ్ సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. ఆరోగ్య సేవలు అందించడంలో వైద్యులు, ఇబ్బంది అలసత్వం వహించకూడదని సూచించారు. ఆశా కార్యకర్తలు బీఎల్ఓ విధులు నిర్వహిస్తున్నవారు బీఎల్ఓ విధులను పూర్తయింత వరకు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ చల్లాదేవి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అనిత, అడిషనల్ డీఎంహెచ్ఓ (ఎయిడ్స్ అండ్ లెప్రసీ) డాక్టర్ సరస్వతి, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ శ్రీకళ, డాక్టర్ అనిత, డాక్టర్ ఆశ్రితారెడ్డి, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్, జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు, ఇన్‌చార్జి మలేరియా అధికారి ఆంజనేయులు పాల్గొన్నారు.



# శైలంలో ప్రత్యేక పట్టుచీర సమర్పించిన సిరిసిల్ల చేనేత కళకారుడు..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

సిరిసిల్లకు చెందిన ప్రముఖ చేనేత కళాకారుడు, చేనేత కళారత్న అవార్డు గ్రహీత దివంగత నల్ల పరంధాములు వారసత్వాన్ని కొనసాగిస్తున్న నల్ల విజయ్ కుమార్, తన వినూత్న కళా ప్రతిభతో రూపొందించిన అగ్గిపెట్టెలో పట్టే ప్రత్యేక పట్టుచీరను మంగళవారం రోజు శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రమేష్ నాయుడు కి కూడా ప్రత్యేకంగా అగ్గిపెట్టె శాలువాను అందజేశారు. ఈ పట్టుచీర పొడవు 5.5 మీటర్లు, వెడల్పు 48 అంగుళాలు, బరువు కేవలం 200 గ్రాములు మాత్రమే ఉండటం విశేషం. అతి సూక్ష్మ నైపుణ్యంతో రూపొందించిన ఈ చీర పూర్తిగా అగ్గిపెట్టెలో ఇమిడేలా తయారు చేయబడింది. ఈ సందర్భంగా నల్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ.. తమ కుటుంబానికి చేనేత కళే జీవనాధారమని, తన తండ్రి నల్ల పరంధాములు స్ఫూర్తితో ఎన్నో వినూత్న ప్రయోగాలు చేస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నానని తెలిపారు. త్వరలో మరో అద్భుతమైన చేనేత కళాఖండాన్ని రూపొందించాలనే సంకల్పంతో స్వామివారి ఆశీస్సులు పొందేందుకు శ్రీశైలం వచ్చినట్లు వెల్లడించారు. సాంప్రదాయ చేనేత కళకు ఆధునిక సృజనాత్మకతను జోడిస్తూ ప్రపంచ స్థాయిలో తెలుగు చేనేత ప్రతిభను చాటేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, భక్తులు నల్ల విజయ్ కుమార్ ప్రతిభను అభినందించి, ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# పుట్టినరోజు సందర్భంగా మొక్క నాటిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కవ్వంపల్లి లక్ష్మి-రాములు

**బలగం టీవీ, బోయినిపల్లి:**

పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని మొక్క నాటిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కవ్వంపల్లి లక్ష్మి-రాములు కుమార్తె కుమారుడు కవ్వంపల్లి సాయి రక్షిత్ హరిత.మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రామన్నపేట గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కవ్వంపల్లి లక్ష్మి రాములు కుమారుడు సాయి రక్షిత్ హరిత జన్మదినం పురస్కరించుకొని వారి ఇంటి ఆవరణలో మరియు వ్యవసాయ క్షేత్రంలో మొక్క నాటారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని తమ వంతుగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతలపల్లి కవిత వెంకటరెడ్డి, అంబేత్కర్ సంఘం చుంచు రాజు, రాజయ్య, లచ్చన్న, బి.ఆర్.ఎస్ నాయకులు బుర్ర పూర్ణచందు,గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దచెరువు ఆక్రమణలు తొలగింపు

**బలగం టీవీ, హైదరాబాద్**



ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్ పెద్ద చెరువు ఆక్రమణలను హైడ్రా మంగళవారం తొలగించింది. రామంతాపూర్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ విస్తీర్ణం 30 ఎకరాలు కాగా 16 ఎకరాల వరకు కబ్జాకు గురైంది. ఇందులో 12 ఎకరాల్లో శాశ్వత కట్టడాలు వచ్చాయి. వీటి జోలికి వెళ్లకుండా మరో 4 ఎకరాల మేర తాత్కాలిక షెడ్డులు, గుడిసెలుంటే వారికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు మంజూరుకు హైడ్రా సిఫారసు చేసింది. ఇలా మొత్తం 18 ఎకరాల మేర చెరువును అభివృద్ధి చేస్తున్న క్రమంలో 1900 గజాల మేర జీ ప్లస్ 2 నిర్మాణంలో ఉన్న వాణిజ్య భవనంతో పాటు 280 గజాల మేర ఉన్న ఆటో గ్యారేజీని కూడా హైడ్రా మంగళవారం తొలగించింది. వర్షాకాలం చెరువు నిండితే గుడిసెలు మునిగిపోయేవి. అక్కడ నివసిస్తున్న వారు ప్రతి ఏటా చాలా అవస్థలు పడుతుండేవారు. చెత్త సేకరణతో పాటు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్ల మంజూరీకి హైడ్రా సిఫారసు చేయగా.. ప్రభుత్వం సానుకూలంగా స్పందించిన విషయం విధితమే. ప్రభుత్వం కూడా కేటాయింపులో ప్రాధాన్యం ఇండ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంది. దాదాపు రూ.19 కోట్లతో రామంతాపూర్ పెద్దచెరువును అభివృద్ధి చేస్తున్న క్రమంలో ఎఫ్‌టీఎల్ విస్తరణ పనులకు ఆటంకాలు తొలగాయి. రామంతాపూర్ చెరువు అభివృద్ధి పనుల్లో ఎలివేషన్‌కు ఈ ఆక్రమణలు తొలగింపు ఉపయోగపడనుంది.

# సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**రాష్ట్ర రవాణా. బీసీ సంక్షేమశాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్**

**బలగం టీవీ, హైదరాబాద్**



ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యతిస్తుందని రాష్ట్ర రవాణా. బీసీ సంక్షేమశాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఇతర ఉన్నత అధికారులతో కలిసి మంత్రి బస్తీ దవాఖానను సందర్శించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైదల్స్ గంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చామన్నారు. ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగికీ మెరుగైన వైద్య సేవలందాలని వైద్యులను ఆదేశించారు. బస్తీ దవాఖానలో ప్రతి రోజూ 100-150 ఓపీ వస్తుందని డాక్టర్లు మంత్రికి వివరించారు. దవాఖాన లో ఓపీ సంఖ్య పెంచాలనీ, రోగుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఆస్పత్రిలో మంత్రి స్వయంగా షుగర్, బ్లడ్ ,బీపీ టెస్ట్ చేసుకున్నారు. జిల్లాలో బస్తీ దవాఖానల్లో రోగులకు అవసరమైన అన్ని రకాల పరీక్షలు తప్పక చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. బస్తీ దవాఖానలో చికిత్స సౌకర్యాలు మెరుగుపరిచి ప్రజల్లో నమ్మకం కలిగించే లా హైదరాబాద్ లో ఉన్న 169 బస్తీ దవాఖానలకు ప్రత్యేకాధి కారులను నియమించామనీ, బస్తీ దవాఖానలో తనిఖీ చేసి రోగుల కు అందుతున్న చికిత్స, ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు, ఓపీ సంఖ్య పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక అందించాలని ఆదేశించినట్టు తెలిపారు.

హైదరాబాద్ బస్తీ దవాఖానలు రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండేలా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వద్ద అవసరమైన చర్యలు తీసుకునేలా ఈ కార్యక్రమం చేపట్టామని స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఉన్న 169 బస్తీ దవాఖానల్లో జిల్లాలో పని చేస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు, జిల్లా కలెక్టరేట్ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తూ ఒక్కో బస్తీ దవాఖానను పరిశీలించి చికిత్స వివరాలు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వం తరుపున అన్ని రకాల అవసరమైన చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. బోరబండ వినాయకనగర్ బస్తీ దవాఖాన అబ్జర్వ ర్ గా విజిట్ చేశాననీ, ఇక్కడ ఒక స్టాఫ్ నర్స్ ఖాళీగా ఉన్నట్టు తన దృష్టికి వచ్చినట్టు తెలిపారు. బస్తీ దవాఖానాలను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. బస్తీ దవాఖానల్లో నెలకొన్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే లా చూస్తామని చెప్పారు. బస్తీ దవాఖానల అభివృద్ధికి జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్, తాను సత్వరమే స్పందిస్తామని చెప్పారు. వర్షాకాలం సీజన్ లో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై అన్ని బస్తీ దవాఖానలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, బస్తీ దవాఖాన వైద్యులు డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గోల్కొండ బోనాలకు పకడ్బందీ ఏర్పాట్లు



**కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**

**బలగం టీవీ, హైదరాబాద్**

చారిత్రక గోల్కొండ కోటలో జరగనున్న బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. ప్రభుత్వం బోనాల ఉత్సవాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, ఏర్పాట్లు ఆ దిశగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. మంగళవారం గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయం వద్ద బోనాల ఉత్సవాల ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కోట పరిసరాల్లో కాలినడకన పర్యటిస్తూ క్యూలైన్లు, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా, భద్రత ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈనెల 16వ తేదీ గురువారం తొలి పూజతో బోనాల ఊరేగింపు ప్రారంభం కానుంది. ఆ రోజున మంత్రులు, ప్రముఖులు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం ఆగస్టు 13 వరకు ప్రతి గురువారం, ఆదివారం ఈ ఉత్సవాలు కొనసాగుతాయి. ఈ నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పటిష్టమైన బారికేడింగ్, క్యూలైన్ల నిర్వహణ చేపట్టాలనీ, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అవసరమైన చోట్ల బయో టాయిలెట్లు ఏర్పాటు చేయాలనీ, భక్తులకు సరిపడా స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలనీ, వైరింగ్‌ను తనిఖీ చేసి, అత్యవసర పరిస్థితి కోసం జనరేటర్లను సిద్ధంగా ఉంచాలన్నారు.సీసీ కెమెరాల ద్వారా పోలీసులు నిరంతర నిఘా ఉంచాలనీ, షీ టీమ్స్‌ను మోహరించి, భద్రతను పటిష్టం చేయాలన్నారు.

**ఊరేగింపు మార్గం పరిశీలన**

లంగర్‌హౌజ్ నుంచి గోల్కొండ కోట వరకు బోనం ఊరేగింపు సాగే మార్గాన్ని కలెక్టర్ పరిశీలించారు. రహదారి ప్యాచ్ వర్క్ పనులు పూర్తి చేయాలని, మార్గంలో ఉన్న కటౌట్లు, హోర్డింగ్‌ల విషయంలో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఊరేగింపు మార్గంలోని దుకాణాలను మూసివేసేలా చర్యలు చేపట్టాలనీ, వృద్ధుల సౌకర్యం కోసం ఎలక్ట్రిక్ బగ్గీని అందుబాటులో ఉంచుతున్నట్టు అధికారులు వెల్లడించారు. లంగర్‌హౌజ్ నుంచి గోల్కొండ కోట వరకు బోనం ఊరేగింపు సజావుగా సాగేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు కల్పించాలని సూచించారు. ఈ పర్యటనలో హైదరాబాద్ ఆర్డీవో రామకృష్ణ, గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫియాజ్, విద్యుత్ శాఖ సీఈ కరుణాకర్, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ వినోద్, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆలయ ఈవో వసంత, పురావస్తు పరిరక్షణ అధికారి మల్లేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ఓటర్ల నమోదు కోసం కాంగ్రెస్ ప్రత్యేక హెల్ప్ డెస్కులు...

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**



సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని 6, 7 వార్డుల్లో ఓటర్ల నమోదు, వివరాల సవరణ కోసం హెల్ప్ డెస్క్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణలో ఓటర్ల జాబితాను మరింత పకడ్బందీగా రూపొందించేందుకు బూత్ లెవెల్ అధికారులు (BLOలు) నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి పౌరుడికి ఓటు హక్కు అత్యంత విలువైనదని, జూలై 18, 2026లోపు బీఎల్‌వోలకు సరైన సమాచారం అందించి, ఓటరు జాబితాలో తమ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు.

సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు మాట్లాడుతూ, ఓటర్లకు అవగాహన కల్పించడం, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణలో సహాయం అందించేందుకు పట్టణంలోని ప్రతి పోలింగ్ బూత్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల జగన్, సూపర్వైజర్లు సబ్బని వేణు, గొప్ప దేవయ్య, కాంగ్రెస్ నాయకులు కంసాల మల్లేశం, అలవాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మద్యమానేరు ముంపు గ్రామాల ప్రజలకు

# పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి



**బలగం టీవీ, బోయినిపల్లి;**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వరదవెల్లి గ్రామంలో మంగళవారం రోజున వ్యవసాయ కార్మిక సంఘం పక్షాన దళితవాడలను సందర్శించి, వారి ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూలంగా విని స్పందించడం జరిగింది.గ్రామంలో వ్యవసాయ కూలీలకు, ఇతర సామాన్య ప్రజానీకానికి ఉపాధి లేక, చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ముంపు గ్రామాల ప్రజలకు

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలి**
**ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 12 కేజీల బియ్యం పంపిణీ మరియు ఇతర నిత్యవసర వస్తువులు అందించాలి**
**అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి**
**తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం డిమాండ్**

పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని చెప్పి మూడు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఏక్కడ కూడా అమలుకు నోచుకుని పరిస్థితి అని, అలాగే అర్హులైన,కొత్తవారికి పెన్షన్లు రాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన కొత్త వారందరికీ అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ ఇంకను అమలు కావడం లేదు. అలాగే యూనియన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇప్పుడు ఇస్తున్నటువంటి ఆరు ,(6)కేజీల బియ్యం, కుటుంబాలకు ఏమాత్రం సరిపోవడం లేదు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రతి వ్యక్తికి 12 ,కేజీల బియ్యం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి గురిజాల శ్రీధర్ తరపున డిమాండ్ చేస్తున్నానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరదవెల్లి గ్రామస్తులు వల్లంపట్ల తిరుపతి, కట్కూరు మహేష్, నేదురి సంజీవ్, కంగారి తిరుపతి, కన్న సోమయ్య, వల్లంపట్ల బాలయ్య, వల్లంపట్ల రాజశేఖర్, వల్లంపట్ల హనుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 'పదేండ్లలో జర్మనీలో భారతీయ విద్యార్థుల సంఖ్య రెట్టింపు'

**బలగం టీవీ, హైదరాబాద్**

భారతదేశం నుంచి విదేశాలకు వెళ్లే విద్యార్థుల్లో అత్యధికులను ఇప్పటికీ యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, ఆస్ట్రేలియా ఆకర్షిస్తున్నాయి. కానీ పెరుగుతున్న ఖర్చులు, కఠినతరం అవుతున్న వీసా నిబంధనల కారణంగా భారతీయ విద్యార్థుల ఆసక్తి ఇప్పుడు ఐర్లాండ్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, జర్మనీ వంటి అభివృద్ధి చెందుతున్న విద్యా గమ్యస్థానాల వైపు మళ్లుతోంది. గడిచిన ఐదేండ్లలో జర్మనీలోని భారతీయ విద్యార్థుల సంఖ్య 2020లో 28,905 నుంచి 2024-25 విద్యా సంవత్సరానికి 59,419కి అంటే, రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగింది. "2035 నాటికి జర్మనీకి సుమారు 7 మిలియన్ల నైపుణ్యం కలిగిన కార్మికులు అవసరమవుతారని ఇనిస్టిట్యూట్ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ రీసెర్చ్ అంచనా వేస్తోంది" అని ఆక్సిలో ఫిన్‌సర్వ్‌కు చెందిన గ్లోబల్‌ఎడ్, సీబీఓ శ్వేతా గురు తెలిపారు.

# తొలి వన్డేలో భారత్ ఘనవిజయం!





**వరుస పరాజయాలకు బ్రేక్..**

**తొలి వన్డేలో 6 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ చిత్తు..**

**ఆల్‌రౌండ్ షోతో మెరిసిన అక్షర్ పటేల్, కెప్టెన్ ఇన్నింగ్స్‌తో రాణించిన శుభ్‌మన్ గిల్**

**బలగం టీవీ, లండన్**

ఇంగ్లండ్ గడ్డపై భారత క్రికెట్ జట్టు ఎట్టకేలకు ఊపిరి పీల్చుకుంది. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఆతిథ్య జట్టుపై టీమిండియా అద్భుత విజయాన్ని నమోదు చేసింది. వరుసగా నాలుగు పరాజయాల అనంతరం అద్భుతమైన పునరాగమనంతో మూడు వన్డేల సిరీస్‌లో శుభారంభం చేసింది. మంగళవారం ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత తొలి వన్డేలో సమష్టిగా రాణించిన భారత్ 6 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను మట్టికరిపించింది. ఈ విజయంతో సిరీస్‌లో 1-0తో ఆధిక్యం సాధించింది.

అదరగొట్టిన అక్షర్.. కుప్పకూలిన ఇంగ్లండ్: టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌ను భారత బౌలర్లు కట్టడి చేశారు. స్పిన్నర్ అక్షర్ పటేల్ ధాటికి ఆతిథ్య జట్టు నిర్ణీత 47.5 ఓవర్లలో 258 పరుగులకే ఆలౌటైంది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో జోరూట్ (76 నాటౌట్), లియామ్ డాసన్ (68) అర్ధశతకాలతో పోరాడగా, బెన్ డకెట్ (43) రాణించాడు. భారత బౌలర్లలో అక్షర్ పటేల్ నాలుగు వికెట్లతో చెలరేగగా.. ప్రసిధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్ రెండేసి వికెట్లు పడగొట్టారు. జస్‌ప్రీత్ బుమ్రా, శివమ్ దూబేకు చెరో వికెట్ దక్కింది.

రోహిత్, కోహ్లీ తీవ్ర నిరాశ: 259 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టుకు ప్రారంభంలోనే గట్టి షాక్‌లు తగిలాయి. భారీ అంచనాలతో బరిలోకి దిగిన సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ(11), విరాట్ కోహ్లీ(5) మరోసారి విఫలమయ్యారు. సామ్ కరణ్ వేసిన చక్కని బంతికి రోహిత్ క్యాచ్ ఔట్ కాగా, ఆర్చర్ సంధించిన అద్భుతమైన ఇన్-స్వింగర్‌కు కోహ్లీ ఎల్బీగా వెనుదిరిగాడు. 48 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ జట్టును గిల్, అయ్యర్ జోడీ ఆదుకుంది.

ఆకట్టుకున్న గిల్ కెప్టెన్సీ ఇన్నింగ్స్: యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (80 రిటైర్డ్ హర్ట్) జట్టును ముందుండి నడిపించాడు. గిల్ తృటిలో సెంచరీ చేజార్చుకున్నప్పటికీ, క్రీజులో ఉన్నంతసేపు ఆకట్టుకున్నాడు. శ్రేయస్ అయ్యర్ (35) తో కలిసి 101 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. అయితే కండరాలు పట్టేయడం (క్రాంప్స్) వల్ల గిల్ మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ఆ వెంటనే శ్రేయస్ అయ్యర్ అనవసర పరుగుకు ప్రయత్నించి రనౌట్ కావడం, కేఎల్ రాహుల్ (1) క్లీన్ బౌల్డ్ కావడంతో భారత శిబిరంలో కాస్త ఆందోళన మొదలైంది.

విజయాన్ని ఖాయం చేసిన అక్షర్ - వాషింగ్టన్: ఒక దశలో ఉత్కంఠగా మారిన మ్యాచ్‌ను అక్షర్ పటేల్ (57 నాటౌట్), వాషింగ్టన్ సుందర్ (52 నాటౌట్) తమ అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత్ వైపు తిప్పారు. ఇద్దరూ సమయస్ఫూర్తితో ఆడుతూ లూజ్ బాల్స్‌ను బౌండరీలకు తరలిస్తూ స్కోరు బోర్డును పరిగెత్తించారు. చివరకు సుందర్ విన్నింగ్ సిక్సర్‌తో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని మ్యాచ్‌ను ముగించాడు. భారత్ 45.2 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 262 పరుగులు చేసి ఘన విజయాన్ని అందుకుంది. ఇరు జట్ల మధ్య రెండో వన్డే మ్యాచ్ గురువారం జరగనుంది.

సంక్షిప్త స్కోర్లు:

ఇంగ్లండ్: 258 ఆలౌట్ (47.5 ఓవర్లలో) (జోరూట్ 76*, లియామ్ డాసన్ 68; అక్షర్ పటేల్ 4/62, ప్రసిధ్ కృష్ణ 2/45)

భారత్: 262/4 (45.2 ఓవర్లలో) (శుభ్‌మన్ గిల్ 80 రిటైర్డ్ హర్ట్, అక్షర్ పటేల్ 57*, వాషింగ్టన్ సుందర్ 52*; సామ్ కరన్ 1/40, ఆర్చర్ 1/48)

# ఫైనల్ కు స్పెయిన్

**2-0తో ఫ్రాన్స్ పై ఏకపక్ష విజయం..**

**ప్రపంచకప్ సెమీఫైనల్లో ఫేవరెట్ జట్టుకు షాక్.పై**

**రెండోసారి వరల్డ్ కప్ ఫైనల్లోకి అడుగుపెట్టిన యూరోపియన్ ఛాంపియన్స్..**

**పూర్తిగా చేతులెత్తేసిన ఎంబాపె**

**బలగం టీవీ, లండన్**



ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో సంచలనం నమోదైంది. టోర్నమెంట్‌లో హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన బలమైన ఫ్రాన్స్ జట్టుకు యూరోపియన్ ఛాంపియన్ స్పెయిన్ కోలుకోలేని షాక్ ఇచ్చింది. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఉత్కంఠభరిత సెమీఫైనల్ పోరులో స్పెయిన్ 2-0 గోల్స్ తేడాతో ఫ్రాన్స్‌ను చిత్తు చేసింది. క్లాస్ ప్రదర్శనతో కదం తొక్కిన స్పెయిన్.. తన సుదీర్ఘ ఫుట్‌బాల్ చరిత్రలో కేవలం రెండోసారి ప్రపంచకప్ ఫైనల్‌కు దూసుకెళ్లి సరికొత్త రికార్డు సృష్టించింది. ఆదివారం జరగబోయే మహా సంగ్రామంలో (ఫైనల్) టైటిల్ కోసం స్పెయిన్ తలపడనుంది.

తొలి నుంచీ స్పెయిన్ జోరు: టోర్నీ ఆరంభం నుండి అద్భుతమైన ఫామ్‌తో దూసుకుపోతున్న ఫ్రాన్స్‌ను ఈ మ్యాచ్‌లో స్పెయిన్ ఏమాత్రం క్లిక్ అవ్వనివ్వలేదు. మ్యాచ్ ఆరంభం నుంచే వ్యూహాత్మకంగా ఆడుతూ ఫ్రాన్స్ డిఫెన్స్‌ను బద్దలు కొట్టింది. ఫ్రాన్స్ ఆటగాడు లూకాస్ దిగ్నే.. స్పెయిన్ స్టార్ లామిన్ యమల్‌ను కింద పడేయడంతో రెఫరీ స్పెయిన్‌కు పెనాల్టీ ఇచ్చారు. దీనిని సద్వినియోగం చేసుకున్న మైకెల్ ఓయర్జబల్ పెనాల్టీని గోల్‌గా మలిచి స్పెయిన్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే పెడ్రో పోరో లభించిన అవకాశాన్ని అద్భుతమైన గోల్‌గా మలచడంతో స్పెయిన్ 2-0తో ఆధిక్యాన్ని బలపరుచుకొని విజయాన్ని ఖాయం చేసుకుంది.

ఫ్రాన్స్ నిరాశ.. ఎంబాపె విఫలం: ఫ్రాన్స్ జట్టుకు ఈ రాత్రి ఏమాత్రం కలిసిరాలేదు. ముఖ్యంగా ఆ జట్టు స్టార్ ఆటగాడు కిలియన్ ఎంబాపె మైదానంలో తీవ్రంగా శ్రమించినప్పటికీ స్పెయిన్ డిఫెండర్లను దాటలేకపోయాడు. ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో సాధారణంగా చెలరేగిపోయే ఎంబాపె.. ఈ మ్యాచ్‌లో ఒక్క గోల్ కూడా చేయలేక చేతులెత్తేశాడు. మ్యాచ్ ముగిసే సమయానికి తీవ్ర నిరాశ, అసహనానికి గురైన ఎంబాపె ఎల్లో కార్డ్ కూడా తెచ్చుకోవడం గమనార్హం. వరల్డ్ కప్ సెమీఫైనల్ చేరడం సాధారణంగా ఏ జట్టుకైనా మంచి ప్రదర్శనే అయినప్పటికీ.. బలమైన ఫ్రాన్స్ ఈ రీతిలో ఓడిపోవడం ఫుట్‌బాల్ అభిమానులను తీవ్ర షాక్‌కు గురిచేసింది.

**ఆదివారం ఫైనల్ పోరు.. ప్రత్యర్థి ఎవరు?**

రెండోసారి ప్రపంచకప్ టైటిల్ లక్ష్యంగా బరిలోకి దిగుతున్న స్పెయిన్.. ఆదివారం జరగబోయే ఫైనల్ మ్యాచ్‌లో తలపడనుంది. రెండో సెమీఫైనల్లో తలపడనున్న ఇంగ్లండ్ లేదా డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా జట్లలో విజేతగా నిలిచిన జట్టుతో స్పెయిన్ ఫైనల్లో తలపడుతుంది. మరోవైపు ఓటమిపాలైన ఫ్రాన్స్ శనివారం జరిగే మూడో స్థానం (Third-place play-off) కోసం మ్యాచ్ ఆడనుంది.



# సింధు 'సూపర్' బోణీ!

**జపాన్ ఓపెన్‌లో రెండో రౌండ్‌కు దూసుకెళ్లిన భారత స్టార్ షట్లర్..**

**వాంగ్ లింగ్ చింగ్‌పై ఏకపక్ష విజయం..**

**ధ్రువ్-తనిషా జోడీ సైతం శుభారంభం.. సాత్విక్-చిరాగ్ రిటైర్డ్ హర్ట్**

**బలగం టీవీ, హైదరాబాద్**

జపాన్ ఓపెన్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్, మాజీ వరల్డ్ ఛాంపియన్ పీవీ సింధు ఘనంగా ఖాతా తెరిచింది. మంగళవారం హోరాహోరీగా ప్రారంభమైన మహిళల సింగిల్స్ తొలి రౌండ్ పోరులో సింధు అద్భుత ప్రదర్శనతో కదం తొక్కింది. మలేషియాకు చెందిన వాంగ్ లింగ్ చింగ్‌ను వరుస గేమ్స్‌లో చిత్తు చేసి టోర్నీలో శుభారంభం చేసింది. 34 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో సింధు 21-14, 21-11 తేడాతో ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం చెలాయించి రెండో రౌండ్‌కు అర్హత సాధించింది.

కోర్టులో సింధు విశ్వరూపం: ప్రపంచ 10వ ర్యాంకర్, రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత అయిన పీవీ సింధు మ్యాచ్ ఆరంభం నుంచే తన క్లాస్ చూపించింది. ప్రత్యర్థి వాంగ్ లింగ్‌కు కోర్టులో ఏమాత్రం కోలుకునే అవకాశం ఇవ్వలేదు. తనకే సాధ్యమైన సుదీర్ఘ ర్యాలీలు, పవర్‌ఫుల్ హాఫ్ స్మాష్‌లు, నమ్మశక్యం కాని నెట్ డ్రాప్‌లతో వాంగ్‌ను ఉక్కిరిబిక్కిరి చేసింది.

తొలి గేమ్‌లో ఒక దశలో 7-4తో ఆధిక్యం సాధించిన సింధు.. కచ్చితమైన షాట్లతో ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచింది. ఈ క్రమంలో వాంగ్ చేసిన అనవసర తప్పిదాలను (అన్‌ఫోర్స్‌డ్ ఎర్రర్స్) అనుకూలంగా మార్చుకుంటూ మొదటి గేమ్‌ను 21-14తో సులువుగా కైవసం చేసుకుంది. ఇక రెండో గేమ్‌లో భారత స్టార్ మరింత దూకుడు పెంచింది. ప్రారంభంలోనే 8-2తో ముందంజ వేసి, ఆ తర్వాత 11-3తో భారీ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆఖరి వరకు అదే జోరును ప్రదర్శిస్తూ 16-5తో మ్యాచ్‌ను వన్-సైడ్ చేసింది. చివరకు 21-11తో రెండో గేమ్‌తో పాటు మ్యాచ్‌ను ముగించి పట్టు నిలుపుకుంది.

మిక్స్‌డ్ డబుల్స్‌లో మిశ్రమ ఫలితాలు

ధ్రువ్-తనిషా జోడీ ముందంజ: టోర్నీలో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ధ్రువ్ కపిలా-తనిషా క్రాస్టో కూడా శుభారంభం చేసింది. కోర్టులో అద్భుత సమన్వయంతో రాణించిన ఈ భారత ద్వయం 21-16, 21-14 వరుస గేమ్స్ తేడాతో స్కాట్లాండ్‌కు చెందిన అలెగ్జాండర్ డన్-జూలీ మాక్‌ఫర్సన్ జోడీపై ఘన విజయం సాధించి రెండో రౌండ్‌లోకి అడుగుపెట్టింది.

రోహన్-రుత్విక జోడీ అవుట్: మరోవైపు మిక్స్‌డ్ డబుల్స్‌లోనే బరిలోకి దిగిన భారత్‌కు చెందిన రోహన్ కపూర్-రుత్విక శివానీ గద్దే జోడీ తీవ్ర నిరాశపరిచింది. తొలి రౌండ్‌లోనే ఈ జోడీ ఇంటిబాట పట్టింది. బలమైన ప్రత్యర్థి, టాప్ సీడ్ చైనా జోడీ ఫెంగ్ యాన్ జే-హువాంగ్ డాంగ్ పింగ్ చేతిలో 11-21, 10-21 తేడాతో భారత జంట పరాజయం పాలైంది.

భారత్‌కు గట్టి షాక్.. సాత్విక్-చిరాగ్ అవుట్!

టోర్నీలో భారత పురుషుల డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్ - చిరాగ్ శెట్టికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. టోర్నీ టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా బరిలోకి దిగిన ఈ జోడీ.. మ్యాచ్ రన్నింగ్‌లో గాయం కారణంగా (రిటైర్డ్ హర్ట్) టోర్నమెంట్ నుండి అర్ధాంతరంగా తప్పుకోవాల్సి వచ్చింది. ఒలింపిక్ రేసులో ఉన్న ఈ అగ్రశ్రేణి జోడీ గాయపడటం భారత బ్యాడ్మింటన్ వర్గాల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

నేటి ప్రత్యేకత: నేనే ఆర్సీబీ (RCB) లక్కీ చార్మ్.. కాస్త లెక్కలేసుకోండి అంటూ పీవీ సింధు సరదాగా వ్యాఖ్యానించడం మ్యాచ్ అనంతరం క్రీడా వర్గాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.




# మెస్సీ వర్సెస్ కేన్..

**ఫైనల్ పోరుకై డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాతో ఇంగ్లండ్ ఢీ..**

**21 ఏళ్ల తర్వాత వరల్డ్ కప్‌లో ముఖాముఖి..**

**రికార్డుల్లో ఇంగ్లండ్‌దే పైచేయి.. మెస్సీ మ్యాజిక్‌పైనే అర్జెంటీనా ఆశలు**

**బలగం టీవీ, అట్లాంటా**

ఫిఫా ప్రపంచకప్‌లో వరుసగా రెండోసారి విశ్వవిజేతగా నిలవాలని ఆశిస్తున్న లియోనల్ మెస్సీ సారథ్యంలోని అర్జెంటీనాకు అత్యంత కీలకమైన పరీక్ష ఎదురుకానుంది. బుధవారం అర్ధరాత్రి జరిగే రెండో సెమీఫైనల్ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా.. బలమైన ఇంగ్లండ్ జట్టుతో అమీతుమీ తేల్చుకోనుంది. సాకర్ సామ్రాజ్యంలో సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ రెండు దిగ్గజ జట్లు.. ప్రపంచకప్ వేదికపై ఏకంగా 21 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ ముఖాముఖి తలపడుతుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

ఓటమెరుగని ఇంగ్లండ్.. సూపర్ ఫామ్‌లో కేన్, బెల్లింగ్‌హామ్:

ఈ మెగా టోర్నీలో ఇంగ్లండ్ జట్టు ఇప్పటివరకు ఓటమనేదే లేకుండా విజయఢంకా మోగిస్తూ దూసుకుపోతోంది. నాకౌట్ దశలో కాంగో, సహ ఆతిథ్య దేశం మెక్సికో, నార్వే జట్లపై వరుస విజయాలు సాధించి సెమీస్‌లో అడుగుపెట్టింది. ఆ జట్టు కెప్టెన్ హ్యారీ కేన్ అద్భుత ఫామ్‌లో ఉంటూ 6 గోల్స్ సాధించగా, మిడ్‌ఫీల్డర్ జూడ్ బెల్లింగ్‌హామ్ సైతం 6 గోల్స్, ఒక అసిస్ట్‌తో ప్రత్యర్థులకు వణుకు పుట్టిస్తున్నాడు.

చెమటోడ్చిన అర్జెంటీనా.. మెస్సీయే కొండంత అండ:

మరోవైపు, డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా మాత్రం ప్రతి మ్యాచ్‌లోనూ తీవ్రంగా శ్రమించి సెమీస్ చేరింది. గ్రూప్-జె లో అగ్రస్థానంలో నిలిచిన ఆ జట్టు.. నాకౌట్ రౌండ్లలో కాబో వెర్డె, ఈజిప్ట్ జట్లను ఓడించేందుకు చెమటోడ్చాల్సి వచ్చింది. క్వార్టర్ ఫైనల్లోనూ స్విట్జర్లాండ్‌పై ఎక్స్‌ట్రా టైమ్‌లో 3-1తో అతికష్టం మీద విజయం సాధించింది. అయితే జట్టును కెప్టెన్ లియోనల్ మెస్సీ ముందుండి నడిపిస్తుండటం అర్జెంటీనాకు కలిసొచ్చే అంశం. ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక గోల్స్ చేసిన మెస్సీ.. ఈ టోర్నీలోనూ 8 గోల్స్, రెండు అసిస్ట్‌లతో ఒంటిచేత్తో జట్టును నడిపిస్తున్నాడు.

ముఖాముఖి రికార్డు: ఇంగ్లండ్‌దే పైచేయి!

చారిత్రాత్మక రికార్డులను పరిశీలిస్తే అర్జెంటీనాపై ఇంగ్లండ్‌దే స్పష్టమైన ఆధిక్యం కనిపిస్తుండటం మెస్సీ అభిమానులను కాస్త ఆందోళనకు గురిచేసే విషయమే. ఇరు జట్ల మధ్య ఇప్పటివరకు 14 అంతర్జాతీయ మ్యాచ్‌లు జరగ్గా.. ఇంగ్లండ్ ఏకంగా 6 సార్లు విజయభేరి మోగించింది. అర్జెంటీనా కేవలం 3 మ్యాచ్‌ల్లోనే గెలవగా, మిగిలిన మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. మరి ఈ రాత్రి జరగబోయే హై-వోల్టేజ్ పోరులో ఇంగ్లండ్ తన ఆధిపత్యాన్ని


## మా ప్లాన్స్‌లో 'రో-కో' ఉన్నారు: కెప్టెన్ శుభ్‌మన్ గిల్

**2027 వన్డే ప్రపంచకప్ రేసులో రోహిత్, విరాట్..**

**దశాబ్ద కాలంగా భారత జట్టుకు వాళ్లే వెన్నుముక..**

**దక్షిణాఫ్రికా పరిస్థితులపై కోహ్లీతో చర్చించానన్న టీమిండియా వన్డే సారథి**

**బలగం టీవీ, లండన్**




వరుసగా రెండు టీ20 సిరీస్‌ల పరాజయాల తర్వాత భారత క్రికెట్ జట్టు ఇప్పుడు వన్డే సిరీస్‌కు సమరశంఖం పూరించింది. ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న టీమిండియా ఇక్కడి ఆతిథ్య జట్టుతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. మంగళవారం నుంచి ప్రారంభం కానున్న ఈ సిరీస్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే జట్టులోకి పునరాగమనం చేయడంతో అందరి దృష్టి వీరిపైనే ఉంది. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్‌తో తొలి వన్డేకు ముందు జరిగిన విలేకరుల సమావేశంలో (ప్రెస్ కాన్ఫరెన్స్) భారత వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పాల్గొని, సీనియర్ల భవిష్యత్తుపై కీలక వ్యాఖ్యలు చేశాడు.

దశాబ్ద కాలంగా వాళ్లే మా బ్యాక్‌బోన్: గత కొద్దిరోజులుగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల వన్డే భవిష్యత్తుపై మాజీలు, క్రీడా వర్గాల్లో రకరకాల చర్చలు నడుస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై గిల్ స్పందిస్తూ, క్లారిటీ ఇచ్చాడు. "రోహిత్ భాయ్, విరాట్ భాయ్ గత దశాబ్ద కాలంగా మా జట్టుకు బ్యాక్‌బోన్ (వెన్నుముక)గా నిలిచారు. ఇప్పటికీ వాళ్లే మా జట్టులో అత్యంత కీలక ఆటగాళ్లు. రాబోయే 2027 వన్డే ప్రపంచకప్ టోర్నీ కోసం బీసీసీఐ మరియు టీమ్ మేనేజ్‌మెంట్ సిద్ధం చేస్తున్న రోడ్ మ్యాప్‌లో, మా ప్లాన్స్‌లో ఈ ఇద్దరు సీనియర్లు ఖచ్చితంగా ఉన్నారు" అని గిల్ స్పష్టం చేశాడు.

ఒత్తిడిని జయించడంలో వారి అనుభవం అమూల్యం: సీనియర్ల ప్రాధాన్యతను కొనియాడుతూ.. "వివిధ రకాల కఠినమైన పిచ్‌లపై, విభిన్న పరిస్థితుల్లో దశాబ్ద కాలంగా వారు నిలకడగా రాణించిన తీరును మనమంతా చూశాం. జట్టులో ఇంతటి అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉంటే, ఒత్తిడితో కూడిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో యువ ఆటగాళ్లకు సులభంగా అవగాహన లభిస్తుంది. ఎందుకంటే వారు కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలను, మంచి చెడు ఫలితాలను చూసి ఉంటారు. కాబట్టి ఎంతటి కష్టకాలంలోనైనా ప్రశాంతంగా ఉంటూ జట్టును నడిపించే సామర్థ్యం వారి అనుభవం ద్వారా జట్టుకు లభిస్తుంది. ఏ జట్టుకైనా అనుభవం అనేది చాలా కీలకం" అని గిల్ పేర్కొన్నాడు.

2027 వరల్డ్‌కప్ కూర్పుపై కోహ్లీతో చర్చలు!

రాబోయే 2027 వన్డే ప్రపంచకప్ దక్షిణాఫ్రికా వేదికగా జరగనుంది. ఈ నేపథ్యంలో అక్కడి పిచ్‌లు, వాతావరణ పరిస్థితులపై అపారమైన అనుభవం ఉన్న విరాట్ కోహ్లీతో తాను ఇప్పటికే చర్చలు జరిపినట్లు గిల్ వెల్లడించాడు. "ప్రాక్టీస్ సమయంలో మేమిద్దరం జట్టు కూర్పుపై సుదీర్ఘంగా మాట్లాడుకున్నాం. దక్షిణాఫ్రికా పర్యటనకు ఎలాంటి కాంబినేషన్ అత్యుత్తమంగా ఉంటుంది? ప్రస్తుతం జట్టులో లేకపోయినా, భవిష్యత్తులో మాకు ఉపయోగపడే ఆటగాళ్లు ఎవరున్నారు? బౌలర్లు, ఆల్‌రౌండర్లు, స్పిన్నర్ల పాత్ర ఎలా ఉండాలి? అనే విషయాలపై కోహ్లీ భాయ్‌తో చర్చించాను" అని గిల్ తెలిపాడు.



## కివీస్ 'ఢీ'కొట్టింది.. విండీస్ చిత్తయింది!

**రెండో వన్డేలో 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌పై న్యూజిలాండ్ ఘనవిజయం..**

**టామ్ లాథమ్ బాధ్యతాయుత ఇన్నింగ్స్.. సిరీస్ 1-1తో సమం**

**బలగం టీవీ, గయానా**

గయానా, జూలై 15 (ఆంధ్ర సచిత్ర క్రీడావార్తలు): వెస్టిండీస్ పర్యటనలో తొలి వన్డే ఓటమితో నిరాశపరిచిన న్యూజిలాండ్ జట్టు వెంటనే తేరుకుంది. ఐదు వన్డేల సుదీర్ఘ సిరీస్‌లో భాగంగా గయానా వేదికగా మంగళవారం జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో కివీస్ జట్టు చెలరేగిపోయింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న న్యూజిలాండ్ 5 వికెట్ల తేడాతో ఆతిథ్య వెస్టిండీస్‌ను చిత్తుచేసింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను కివీస్ 1-1తో సమం చేసి సత్తా చాటింది.

లెనాక్స్ స్పిన్ మ్యాజిక్.. కుప్పకూలిన విండీస్: టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ జట్టుకు న్యూజిలాండ్ బౌలర్ జేడన్ లెనాక్స్ తన బౌలింగ్‌తో చుక్కలు చూపించాడు. లెనాక్స్ (5/19) కెరీర్ బెస్ట్ స్పెల్‌తో విండీస్ బ్యాటింగ్ లైనప్ నడుం విరిచాడు. అతని ధాటికి తట్టుకోలేకపోయిన కరేబియన్ బ్యాటర్లు క్రీజులో ఎక్కువసేపు నిలవలేకపోయారు. దీనితో వెస్టిండీస్ జట్టు 36 ఓవర్లలో కేవలం 138 పరుగులకే కుప్పకూలి ఆలౌటైంది.

**రాణించిన లాథమ్.. కివీస్ లాంఛనం పూర్తి**

అనంతరం 139 పరుగుల సులభమైన లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టు 32.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. విండీస్ బౌలర్లు కాస్త ప్రతిఘటించినప్పటికీ, సీనియర్ బ్యాటర్ టామ్ లాథమ్ (37 నాటౌట్) అత్యంత బాధ్యతాయుతంగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

17న మూడో వన్డే సమరం

ప్రస్తుతం ఇరు జట్లు 1-1తో సిరీస్‌లో సమవుజ్జీగా నిలవడంతో ఈ నెల 17న (శుక్రవారం) జరగబోయే మూడో వన్డే మ్యాచ్ అత్యంత ఆసక్తికరంగా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌లో ఆధిక్యంలోకి దూసుకెళ్లాలని ఇరు జట్లు భావిస్తున్నాయి.

సంక్షిప్త స్కోర్లు:

వెస్టిండీస్: 36 ఓవర్లలో 138 ఆలౌట్ (జేడన్ లెనాక్స్ 5/19)

న్యూజిలాండ్: 32.4 ఓవర్లలో 142/5 (టామ్ లాథమ్ 37 నాటౌట్)

## టేబుల్ టెన్నిస్‌లో భారత్ సరికొత్త చరిత్ర!

**బలగం టీవీ, న్యూఢిల్లీ**



భారత టేబుల్ టెన్నిస్ (టీటీ) చరిత్రలో సరికొత్త మైలురాయి నమోదైంది. ఇంటర్నేషనల్ టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ (ITTF) తాజాగా విడుదల చేసిన అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో భారత్‌కు చెందిన మూడు వేర్వేరు జోడీలు తొలిసారిగా టాప్-10లోకి ప్రవేశించి సరికొత్త అధ్యాయాన్ని లిఖించాయి. పురుషుల, మహిళల, మరియు మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో మన దేశ ప్యాడ్లర్లు సంచలన ప్రదర్శనతో కెరీర్ బెస్ట్ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ప్రపంచ రెండో ర్యాంక్‌లో మానుష్-మానవ్ జోడీ: మెన్స్ డబుల్స్ విభాగంలో భారత్‌కు చెందిన మానుష్ షా - మానవ్ ఠక్కర్ జోడీ అద్భుత రికార్డును నెలకొల్పింది. తాజా ర్యాంకింగ్స్ ప్రకారం ఈ జోడీ ప్రపంచ రెండో (2nd) ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. భారత టేబుల్ టెన్నిస్ డబుల్స్ చరిత్రలోనే ఒక జోడీ సాధించిన అత్యుత్తమ ర్యాంక్ ఇదే కావడం విశేషం. మహిళలు, మిక్స్‌డ్‌లోనూ జోరు: మరోవైపు మహిళల డబుల్స్ విభాగంలో దివ్య చిటాలె - యశస్విని ఘోర్పడె జోడీ అద్భుత పురోగతి సాధించి ప్రపంచ 10వ ర్యాంక్‌కు చేరుకుంది. అలాగే మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలోనూ భారత్‌కు తిరుగులేని ర్యాంక్ దక్కింది. దివ్య చిటాలె - మానుష్ షా ద్వయం ప్రపంచ టాప్-5 ర్యాంకింగ్స్‌లోకి దూసుకెళ్లి భారత్ కీర్తిపతాకాన్ని అంతర్జాతీయ వేదికపై రెపరెపలాడించింది.